RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

తెలుగు దిన పత్రిక

## హామీలపై హోరెత్తిన బీజేపీ, ఆదిబట్లలో కాంగ్రెస్‌పై వినతిపత్రం సమర్పణ

**- గ్యారెంటీలు ఎక్కడ ప్రజల తరపున బీజేపీ గళమెత్తింది**




**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మార్చ్ 17:-**ఆదిబట్ల, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆదిబట్ల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర జిల్లా పార్టీ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీల పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చి, వాటిని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని బీజేపీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. ప్రజలను మోసం చేసే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, వెంటనే అన్ని హామీలను పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం మున్సిపాలిటీ అధ్యక్షులు గజ్జల నరసింహా రెడ్డి, ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బి. ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి యెలిగపల్లి నారాయణ యాదవ్, జిల్లా నాయకులు పి. లక్ష్మీపతి గౌడ్, యు. అశోక్ గౌడ్, మనోహర్ లాల్, సతీష్ గౌడ్, నరేందర్ చారి, వెంకట్ రెడ్డి, రవి గుప్తా, శ్రీనివాస్ గౌడ్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి పి. హరి శంకర్ గౌడ్, గజ్జల యాదగిరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం ప్రభుత్వ బాధ్యత అని, హామీల అమలులో విఫలమైతే ప్రజా ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు నినాదాలతో ప్రభుత్వాన్ని నిలదీశారు.

## మహావీర్ జయంతి మహోత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డికి ఘన ఆహ్వానం



**(హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) మార్చ్ 17:-**హైదరాబాద్: భగవాన్ మహావీర్ 2625వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఈనెల 26న నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ గ్రౌండ్స్‌లో జరిగే మహోత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని జైన్ సేవా సంఘ్ సభ్యులు ఆహ్వానించారు. మంగళవారం శాసనసభలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో జైన్ సంఘ్ ప్రతినిధులు సీఎంను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. శాసనసభ విరామ సమయంలో జరిగిన ఈ సమావేశంలో వేడుకల ప్రాముఖ్యతను వివరించి, మహావీర్ జయంతిని విశేషంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జైన్ సేవా సంఘ్ చైర్మన్ యోగేష్ కుమార్ జైన్, అధ్యక్షులు ఉమేష్ కుమార్ జైన్, కార్యదర్శి విమల్ చంద్ జైన్, మహేందర్ జైన్, దిలీప్, అమిత్, ప్రవీణ్, సుమిత్, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.మహావీర్ సందేశాలను ప్రజల్లో విస్తరించే ఈ వేడుకలకు ముఖ్యమంత్రి హాజరవుతారని సంఘం సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## 27న శ్రీ సీతారాముల శోభాయాత్ర విజయవంతం చేయండి

**- బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతంరావు**





**హైదరాబాద్, మార్చి 17:** శ్రీరామ నవమి ఉత్సవ సమితి అంబర్పేట నియోజకవర్గం ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన నిర్వహించనున్న శ్రీ సీతారాముల వారి శోభాయాత్రను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి శోభాయాత్ర కన్వీనర్ డాక్టర్ ఎన్.గౌతంరావు పిలుపునిచ్చారు. శోభాయాత్ర గోల్నాక డివిజన్ కన్వీనర్ ఎం.రమణ అధ్యక్షతన మంగళవారం సుందర్ నగర్, భావసార్ క్షత్రియ భవన్ లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. శోభాయాత్ర అంబర్ పేట మున్సిపల్ మైదానం వద్ద 27న శుక్రవారం మధ్యహ్నం 3గంటలకు ప్రారంభమై కాచిగూడ చౌరస్తా వీరసావర్కర్ విగ్రహం వరకు సాగుతుందని ఆయన తెలిపారు. హిందూ బంధువులు, యువకులు, పార్టీలకతీతంగా శోభాయాత్రలో అందరూ పాల్గొని శ్రీసీతారాముల కృపకు పాత్రులు కాగలరని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు కేసరి నర్సింగ్ యాదవ్, డిఆర్ఎస్ నరేంద్ర ఆచారి, ఎస్.శ్రీధర్ గౌడ్, మూల రవీందర్, మల్లికార్జున్, రవి, అజయ్, రాజశేఖర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాసిటీ పేరుతో భూముల బలి గ్రీన్ ఫీల్డ్ రోడ్ రద్దు చేయాలి

**- లంబాడీల పట్టా భూములపై కన్నేయొద్దు**



**(హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) మార్చి 17:-**రంగారెడ్డి జిల్లా పరిసర ప్రాంతాల్లో గిరిజనుల భూములపై జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా లంబాడీ సమాజం గళమెత్తింది. ఫార్మాసిటీ, ఫోర్త్ సిటీ పేర్లతో గిరిజనుల భూములను సేకరించడం, గ్రీన్ ఫీల్డ్ రోడ్ నిర్మాణం పేరుతో భూములను కోల్పోయే పరిస్థితి ఏర్పడటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మంగలిగడ్డ తండా, మరలకుంట, వాయలికుంట, కుర్మిది, పోతుబండ దాదాపు 18 తండాలకు చెందిన గిరిజన రైతులు నిరాహార దీక్షకు దిగారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవాత్ రాంబల్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం కొనసాగింది. గిరిజన మహిళలు, గ్రామస్తులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి తమ ఆవేదన తెలియజేశారు. నాయకులు మాట్లాడుతూ, గతంలో ఫార్మాసిటీ పేరుతో సుమారు 14 వేల ఎకరాల భూములు సేకరించగా, ప్రస్తుతం ఫోర్త్ సిటీ పేరుతో మరలా భూములపై కన్నేయడం జరుగుతోందని ఆరోపించారు. ముఖ్యంగా లంబాడీలకు చెందిన కొద్దిపాటి పట్టా భూములను ప్రొహిబిటెడ్ లిస్టులో చేర్చి, వాటిని ఇతర వర్గాలకు మళ్లించే ప్రయత్నం జరుగుతోందని తీవ్రంగా విమర్శించారు.అదేవిధంగా 330 ఫీట్ల గ్రీన్ ఫీల్డ్ రోడ్ నిర్మాణం వల్ల తండాలకు చెందిన వందల ఎకరాల భూములు నష్టపోతున్నాయని, వెంటనే ఈ ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రీన్ ఫీల్డ్ రోడ్ పరిధిలో ఉన్న సుమారు 350 ఎకరాల లంబాడీ భూములను ప్రొహిబిటెడ్ లిస్టు నుంచి తొలగించి అసలు పట్టాదారుల పేర్లను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం అధికారంలోకి రావడానికి లంబాడీల ఓట్లు తీసుకుని, ఇప్పుడు వారి జీవితాలతో ఆటలాడుతున్నారని మండిపడ్డారు. భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం వినియోగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ, ఈ విధానాలను తక్షణమే నిలిపివేయాలని హెచ్చరించారు. ఈ నిరాహార దీక్ష గ్రీన్ ఫీల్డ్ రోడ్ రద్దు అయ్యే వరకు, అలాగే లం బాడీల భూములకు న్యాయం జరిగే వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. తమ హక్కుల కోసం చివరి

వరకు పోరాటం చేస్తామని గిరిజన నాయకులు ప్రభుత్వానికి కఠిన హెచ్చరిక జారీ చేశారు.

## వెలుగుమట్ల బాధితుల న్యాయానికి 'నిజ నిర్ధారణ కమిటీ' కవిత ఘాటు వ్యాఖ్యలు





**(హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) మార్చ్ 17:-**సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడుతూ వెలుగుమట్ల బాధితుల సమస్యపై కీలక ప్రకటనలు చేశారు. బాధితులందరికీ న్యాయం జరగాలనే ఉద్దేశంతో ఒక "నిజ నిర్ధారణ కమిటీ"ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కమిటీ బాధితులకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వం వెంట పడుతూ పోరాటం చేస్తుందని తెలిపారు. రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్, ఆర్మీ మాజీ మేజర్ మదన్ మోహన్, ప్రొఫెసర్లు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టులతో కూడిన ఈ కమిటీ స్వతంత్రంగా పనిచేస్తుందని కవిత పేర్కొన్నారు. ప్రభుత్వానికి సూచనలు ఇస్తూ పేదవారికి న్యాయం జరిగేలా కృషి చేస్తుందని తెలిపారు. వెలుగుమట్లలో ప్రభుత్వం ఎలాంటి నోటీసులు లేకుండా సుమారు 750 ఇళ్లను కూల్చివేసిందని ఆమె తీవ్రంగా విమర్శించారు. ప్రజా పోరాటాల ఫలితంగా ప్రభుత్వం 350 మందికి పట్టాలు, మరో 110 మందికి ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం ప్రకటించినా, ఇంకా చాలా మందికి న్యాయం జరగలేదని అన్నారు. బాధితుల ఇళ్లు పూర్తయ్యే వరకు వారి జీవనోపాధి, అద్దె, పిల్లల విద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 9 నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తవుతుందని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, అప్పటి వరకు బాధితులు ఎక్కడ నివసించాలనే ప్రశ్నను లేవనెత్తారు. అలాగే, ప్రొఫెసర్ కోదండరాం, హరగోపాల్, ఆకునూరి మురళి వంటి మేధావులు ఈ అంశంపై స్పందించాలని కవిత కోరారు. మేధావుల మౌనం సమాజానికి నష్టమని పేర్కొంటూ, వెలుగుమట్లకు వెళ్లి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని సూచించారు.

ప్రభుత్వం, అధికారులు ఈ కమిటీకి పూర్తిగా సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పేదలకు న్యాయం జరిగే వరకు జాగృతి, ధర్మ సమాజ్ పార్టీ పోరాటం కొనసాగిస్తాయని స్పష్టం చేశారు.

## వాస్తు ప్రకారం గుప్పెడు బియ్యంతో మీ అదృష్టాన్ని మార్చుకోవచ్చు



వాస్తు శాస్త్రం ప్రకారం మన ఇంట్లోని వస్తువులు కేవలం మన అవసరాలు తీర్చడానికే కాదు.. మన ఆర్థిక స్థితిగతులను మార్చడానికి కూడా ఉపయోగపడతాయి. ఆదాయం బాగున్నా చేతిలో రూపాయి కూడా మిగలడంలేదని ఎంతోమంది బాధపడుతుంటారు. అనవసర ఖర్చులతో కొంతమంది సతమతమవుతుంటారు. అయితే వాస్తు ప్రకారం ఈ చిన్న బియ్యం చిట్కాతో అద్భుత ఫలితాలను పొందొచ్చని నిపుణులు చెబుతున్నారు. వాటి గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం. సంపదను ఆకర్షించడంలో బియ్యం కీలక పాత్ర పోషిస్తుంది.ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కాలంటే కొన్ని సూచనలు పాటించాలి.ఒక శుభ్రమైన ఎర్రటి కాటన్ వస్త్రాన్ని తీసుకొనిఅందులో విరగని గుప్పెడు బియ్యం వేసి చిన్న మూటలా కట్టండి.ఇంటి ప్రధాన ద్వారం వద్ద నిలబడి చూసినప్పుడు,ఎడమ వైపు భాగంలో ఈ బియ్యం మూటను వేలాడదీయండి.

వాస్తు రీత్యా ఇంటి ఎడమ భాగం లక్ష్మీ కటాక్షానికి, సంపద నిల్వ ఉండటానికి చిహ్నం.ఒక వారం పాటు ఇలా ఉంచిన తర్వాత, ఆ బియ్యాన్ని తీసుకెళ్లి ఏదైనా చెట్టు మొదట్లో వేయాలి.ఇలా చేయడం వల్ల ఇంట్లోని ప్రతికూల శక్తి తొలగిపోతుంది.ధన ప్రవాహం పెరుగుతుందని వాస్తు నిపుణులు చెబుతున్నారు.కేవలం బియ్యమే కాకుండా, ఇంటి గుమ్మం వద్ద కొన్ని మార్పులు చేసినా మీకు కలిసివస్తుంది.ఇంటి ప్రధాన ద్వారానికి ఎప్పుడూ మామిడి ఆకులు లేదా బంతి పూల తోరణాలు కట్టాలి.దీనివల్ల సానుకూల శక్తి, శుభ శక్తులు ఇంట్లోకి ప్రవేశిస్తాయి.గుమ్మం వద్ద మనీ ప్లాంట్ లేదా వెదురు మొక్కలను పెంచడం వల్ల ప్రశాంతతతో పాటు ఆర్థిక వృద్ధి ఉంటుంది.ప్రధాన ద్వారం వద్ద మెటల్ విండ్ చైమ్స్ ఏర్పాటు చేస్తే,వాటి నుంచి వచ్చే శబ్దం ప్రతికూల శక్తిని, దిష్టి దోషాలను హరిస్తుంది.గుమ్మానికి పైభాగంలో చిన్న అద్దం అమర్చడం వల్లబయట నుంచి వచ్చే నెగటివ్

వైబ్రేషన్స్ తిరిగి వెనక్కి వెళ్లిపోతాయి.ఇటువంటి చిన్న చిన్న మార్పులే

మీ సంపదను రక్షిస్తుంటాయి.

## గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా చింతలపాటి వెంకటరామయ్య నామినేషన్ ...

**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి అమరావతి :**
అమరావతి.గుంటూరు బార్ అసోసియేషన్ 2026--27 ఎన్నికలు ఈనెల 31వ తేదీన జరుగుతున్న నేపథ్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రముఖ సీనియర్ న్యాయవాది చింతలపాటి వెంకటరామయ్య (సివిఆర్) అధ్యక్షునిగా మంగళవారం ఉదయం నామినేషన్ వేశారు. పలువురు సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు ఊరేగింపుగా వచ్చి బార్ అసోసియేషన్ ఛాంబర్ కార్యాలయంలో ఎన్నికల అధికారి యంగలశెట్టి శివ సూర్యనారాయణకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల కతీతంగా ప్రముఖ సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. తొలుత కోర్ట్ కాంపౌండ్ లోని న్యాయదేవతల విగ్రహాలకు మరియు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల అర్పించి ర్యాలీగా వచ్చి నామినేషన్ వేశారు.



RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# హైదరాబాద్ శివారులో గోవుల అక్రమ రవాణాయత్నం
## వాహనం బోల్తా పడటంతో వెలుగుచూసిన ఘటన

**హయత్ నగర్:** గోవులను తల్లిగా భావించే దేశంలో ఆవులకు రక్షణ లేకుండా పోతుంది. దేశ వ్యాప్తంగా నిత్యం ఏదో ఒక చోట ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. తాజాగా రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనూ ఇలాంటి ఘటన జరిగింది. అయితే అక్రమమంగా గోవులను తరలిస్తున్న వాహనం బోల్తా పడింది. దీంతో వాహనంలోని గోవులకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే, పోలీసులకు దొరకకూడదని : ఈరోజు తెల్లవా రుజామున హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోవులను అక్రమంగా తరలించారు. ఈ వాహనం పోలీసులకు దొరకకూడదనే ఉద్దేశంతో అత్యంత వేగంగా నడిపారు. వాహనం అకస్మాత్తుగా యూటర్న్ తీసుకున్న క్రమంలో రోడ్డుపై పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో వాహనంలో ఉన్న 10 ఎడ్లు, 4 ఆవులకు తీవ్ర గాయాలయ్యాయి. మూగజీవాలు రోడ్డుపై పడి విలవిలలాడటం చూసి స్థానికులు స్పందించారు. వెంటనే పోలీసులకు సమాచారం చేరవే యంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. వాటిని సురక్షితంగా వేరే వాహనంలో యుగతులసి గోక్షేత్రానికి తరలించారు.గోవధ నిషేధ చట్టాన్ని నీరుగారుస్తున్నారు : తెలంగాణ రాష్ట్రంలో గోవధ నిషేధ చట్టాలు పూర్తిగా నీరుగారిపోయాయని, అక్రమ రవాణాదారులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని యుగతులసి ఫౌండేషన్ చైర్మన్, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు కె. శివకుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈరోజు తెల్లవారు జామున హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సమీపంలో జరిగిన ఘటనే ఇందుకు సజీవ సాక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంపై పలు విమర్శలు సంధించారు.చట్టాల ఉల్లంఘన: తెలంగాణలో గోవధ నిషేధ చట్టాలను ప్రభుత్వం పూర్తిగా తుంగలో తొక్కిందని మండిపడ్డారు. అక్రమ రవాణాకు ప్రభుత్వం పరోక్షంగా సహకరిసోందని ఆరోపించారు.బక్రీద్ ముందస్తు చర్యలు: రానున్న బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే సరిహద్దుల్లో పటిష్టమైన చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ బాధ్యత: గోరక్షకుల సహకారంతో ఒక్క అక్రమ వాహనం కూడా హైదరాబాద్‌లోకి ప్రవేశించకుండా చూడాల్సిన బాధ్యత పూర్తిగా పభుత్వానిదేనని స్పష్టం చేశారు.ఉద్యమ హెచ్చరిక: ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి గోవధ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు



చేయకపోతే, యుగతులసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, దీనివల్ల కలిగే తీవ్ర పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.గోమాతను కాపాడుకోవడం మన అందరి బాధ్యత : ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మూగజీవాలు రోడ్లపాలవుతున్నాయని టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు కె.శివకుమార్? ఆరోపించారు. అక్రమ రవాణాను అరికట్టడ ంలో విఫలమైతే గోరక్షకుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. గోమాతను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. 'ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మూగజీవాలు రోడ్లపాలవుతున్నాయి. అక్రమ రవాణాను అరికట్టడంలో విఫలమైతే గోరక్షకుల ఆగ్రహానికి గురికాక తప్పదు. గోమాతను కాపాడుకోవడం మన అందరి బాధ్యత." – కె. శివకుమార్, యుగతులసి ఫౌండేషన్ ఛైర్మన్?

# పార్టీ వారిని దూరం పెడుతుందా..?
## నాలుగు దశాబ్ధాల అనుబంధం నాది



**కరీంనగర్ :** పార్టీని వీడాల్సిన పరిస్థితి ఏర్పడటం నాకెంత బాధాకరంగా ఉంటుందని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పబోతునారంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నాలుగు దశాబ్ధాల అనుబంధాన్ని తెంపుకోవడం మామూలు విషయం కాదు కదా. ఎంత సఫకేషన్ ఉంటే.. హ్యుమిలియేషన్ ఉంటే ఈ నిర్ణయం తీసుకునే పరిస్థితి వస్తదన్నారు. చేసేదంత చేసుకుంట మళ్లీ శ్రీరంగనీతులు చెప్తున్నారు. నా బాధ నాకుంటది కదా. నాకు గౌరవం లభించనప్పుడు ఖచ్చితంగా ఒక నిర్ణయం తీసుకుంటాను. దాని ప్రభావం ఎలా ఉంటుందో కాలమే నిర్ణయిస్తుందన్నారు. తాను ప్రస్తుతానికి కాంగ్రెస్‌లోనే ఉన్నానని.. కాంగ్రెస్‌ను వదిలిపెట్టడానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కారణమవుతారన్నారు. సంజయ్‌ను ఎవరు ప్రోత్సహిస్తున్నారో అర్థం కావడం లేదు. ఈ సమస్య పరిష్కారం అవుతుందని నేను అనుకోవడం లేదు. కాంగ్రెస్‌లోని మిత్రులు ఈ విషయంలో మాట్లాడుతున్నారు. నాకు కార్యకర్తల అభిప్రాయాలు ముఖ్యం..కాంగ్రెస్ అధిష్టానంది కూడా బాధ్యతేనన్నారు.నేను పార్టీని వీడటంలో సంజయ్‌ది ఒక్కటే పాత్ర కాదు.. ఆరు గ్యారంటీల అమలులో జాప్యం ఉంది. ప్రజల్లో అసంతృప్తి ఉంది. నేను పార్టీని వీడితే పార్టీ ఆగుతుందా..? ఒక్కడు పోతే ఆగదు. కాంగ్రెస్‌లోకి వచ్చిన 10 మంది ఎమ్మెల్యేలను దూరం పెట్టడమే పరిష్కార మార్గం.. పార్టీ వారిని దూరం పెడుతుందా..? అలా అయితే కాంగ్రెస్‌లో సమస్యకు పరిష్కార మార్గం వచ్చినట్టేనని జీవన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# బీజేపీ కార్యకర్తలపై దాడి.. సీఎం స్పందించాల్సిందే



**హైదరాబాద్, మార్చి 17:** తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు (మంగళవారం) కలిశారు. రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులపై డీజీపికి వినతిపత్రం అందజేశారు రాంచందర్‌రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మంచి ఓటింగ్ శాతం వచ్చిందని.. దాన్ని జీర్ణించుకోలేక కక్షపూరితంగా దాడులు చేస్తున్నారని ఆరోపించారు. పోటీ చేయవద్దని హెచ్చరించినా బీజేపీ కార్యకర్తలు పోటీ చేసినందుకు వారిపై దాడులు జరుగుతు న్నాయని ఆయన విమర్శించారు. గతంనల్లగొండలో బీజేపీ కార్యకర్తపై జిల్లా ఎస్పీ చేయి చేసుకున్నారని.. నిన్న(సోమవారం) పరిగి పోలీస్ స్టేషన్‌లో సీఐ మరో కార్యకర్తపై దాడి చేశారని చెప్పారు. హోంమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి దీనిపై స్పందించాలని రామచంద్రరావు డిమాండ్ చేశారు. పోలీస్ శాఖ మొత్తం కాంగ్రెస్ కార్యక ర్తల్లా పనిచేస్తోందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో డీజీపీకి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. డీజీపీ సానుకూలంగా స్పందిస్తూ విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కో వాల్సి ఉంటుందని కాంగ్రెస్ నాయకత్వాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు హెచ్చరించారు.

# తెలంగాణ అసెంబ్లీలో మాటల యుద్ధం

**హైదరాబాద్, మార్చి 17:** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు) కొనసాగుతున్నాయి. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికిధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం నడిచింది. రాష్ట్ర ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శలు గుప్పించారు. 'పెన్షన్ ఎంచనందుకు ధన్యవాదాలు చెప్పాలా నిరుద్యోగ భృతి ఇవ్వనందుకు ధన్యవాదాలు చెప్పాలా.. ఉద్యోగులను మోసం చేసినందుకుధన్యవాదాలు చెప్పాలా. ఎందుకు ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పాలి' అనికేటీఆర్‌ప్రశ్నించారు. కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రులు కూడా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.కేటీఆర్‌కు కోమటిరెడ్డి కౌంటర్‌కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పాలని అన్నారు. 'రేషన్ కార్డు ఇచ్చినందుకు ధన్యవాదాలు చెప్పాలి. యంగ్ ఇండియా స్కూల్ కట్టినందుకు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ఇచ్చినందుకు, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినందుకు ధన్యవాదాలు చెప్పాలి' అని అన్నారు. కేటీఆర్ ఓపికగా ఉండాలని మంత్రి హితవుపలికారు. ఈ ప్రభుత్వం పేదల కోసమే ఉందని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పు చేసిందని.. వాటికి తాము వడ్డీ కడుతున్నామని.. అందుకు ధన్యవాదాలు చెప్పాలంటూ కేటీఆర్‌కు మంత్రి కోమటిరెడ్డివెంకటరెడ్డిధీటైనజవాబిచ్చారు.కేటీఆర్‌పై డిప్యూటీ సీఎం ఫైర్‌గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పకుండా ప్రభుత్వాన్ని కేటీఆర్ విమర్శిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పారు. కోటి ఆరు లక్షల కుటుంబాలకు సన్నబియ్యం ఇస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందరికీ ఇస్తామన్నారు.. ఇచ్చారా అని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. రూ.22,500 కోట్లతో ఒక్కో నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు.రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో వేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500బోనస్‌ఇస్తున్నామన్నారు. 'మీలా మేము ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఇవ్వకుండా వదల్లేదు. మూడు ఎకరాలు ఇస్తామని ఇవ్వకుండా వదిలేయలేదు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని మోసం చేయలేదు. మీరు తెచ్చిన అప్పులకు అసలు, వడ్డీలు కడుతూనే ఈ పనులన్నీ చేస్తున్నాం' అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు అన్నట్టుగా పాలన: కేటీఆర్‌సీఎం తొలి సంతకం పెట్టిన ఫైలుకే దిక్కులేదని, ఇంకా ఈ ప్రభుత్వం మాటలు ఎవరు నమ్ముతారని కేటీఆర్ విమర్శించారు. 'మహాలక్ష్మి పథకం కింద ప్రతి కుటుంబానికి రెండున్నర లక్షలు ఇస్తామన్నారు.. ఇచ్చారా' అని ప్రశ్నించారు. ఈ రెండున్నర సంవత్సరాలు ప్రజలకు పరిహాస నామ సంవత్సరంగానే మిగిలిందని ఎద్దేవా చేశారు. ఎగ్గొట్టు, కూలగొట్టు,



చెడగొట్టు అన్నట్లుగా రెండేళ్ల పాలన సాగిందన్నారు. ప్రజా పాలనలో ప్రజలు కోటీ 85 లక్షల దరఖాస్తులు పెట్టుకున్నారని.. ఎక్కడికి పోయాయి ఆ దరఖాస్తులు అని ప్రశ్నిస్తూ.. గల్లంతయ్యాయా అంటూ కేటీఆర్ నిలదీశారు. టీ 20 మాదిరిగా 420 పోటీలు పెడితే ఈ ప్రభుత్వమే గెలుస్తుందంటూ మాజీ మంత్రి సెటైర్ విసిరారు. సీఎం తీరు ఎన్నికల ముందు దానకర్ణ.. ఆ తర్వాత కుంభకర్ణలా మారిందన్నారు. అట్టర్ ఫ్లాప్ ప్రభుత్వం సంబరాలు చేసుకుంటోందని కేటీఆర్‌వ్యాఖ్యలు చేశారు.కేటీఆర్‌ది ఊకదంపుడు ఉపన్యాసం: మంత్రి శ్రీధర్ బాబుప్రభుత్వానికి కేటీఆర్ సలహాలు, సూచనలు ఇస్తారనిఅనుకున్నామని.. ఎవరో రాసిన స్క్రిప్ట్‌ను చదువుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారంటూ విమర్శించారు. ప్రధానమంత్రి దగ్గరకు కేటీఆర్ ఎన్నిసార్లు వెళ్లారో లెక్క తీయాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్నిసార్లైనా ఢిల్లీకి వెళతామని.. ప్రధానిని మంత్రులను కలుస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి బీఆర్ఎస్‌లా తాము ఢిల్లీకి వెళ్లడం లేదని అన్నారు. కేటీఆర్ సత్యదూరమైనమాటలుమాట్లాడుతున్నారన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో ఫ్లాప్ అయింది బీఆర్ఎస్ అంటూ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.ఢిల్లీకి వెళ్తే నిధుల తెస్తారనుకున్నాం: కేటీఆర్‌మంత్రి వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ.. 'మీరు ఎన్నిసార్లు ఢిల్లీకి వెళ్లినా మాకు అభ్యంతరం లేదు. మీరు ఢిల్లీకి పోతే నిధులు తెస్తారని అనుకున్నాం. కానీ మీరు ఢిల్లీకి వెళ్లి నిధులు ఇచ్చేసి వస్తున్నారు. రూ.3.60 లక్షల కోట్ల ఐటీ ఎక్స్‌పోర్ట్స్ అని మంత్రి బయట చెప్పారు. కానీ గవర్నర్ ప్రసంగంలో రూ.7 వేల కోట్లు తగ్గాయని చెప్పారు' అంటూ మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

# కరీంనగర్ సీపీ జల్సాలు ప్రైవేటు వ్యక్తులకు ఏకే-47, బుల్లెట్లు కౌశిక్ రెడ్డి తీవ్ర ఆరోపణలు

**కరీంనగర్** నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంపై.. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన కౌశిక్ రెడ్డి.. పోలీస్ ఉన్నతాధికారులు అధికార దుర్వినియోగానికిపాల్పడుతున్నారనిమండిపడ్డారు. కరీంనగర్ సీపీకి జల్సాలు ఎక్కువ అయ్యాయని.. చట్టాన్ని రక్షించేందుకు ప్రభుత్వం ఇచ్చిన ఆయుధాలను.. ఆయన ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చికాల్పులుజరిపిస్తున్నారని సంచలన ఆరోపణలకు తెర తీశారు.గతేడాది సెప్టెంబర్ నెలలో కరీంనగర్ ఫైరింగ్ రేంజ్‌లో సీపీ గౌస్ ఆలం భార్య, ఆమె ఐదుగురు ఫ్రెండ్స్ కలిసి 10 రౌండ్లు కాల్పులుజరిపినట్లు కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఏకే-47, తుపాకులతో సుమారు 160 బుల్లెట్లను కాల్చారని.. అయితే ప్రైవేట్ వ్యక్తులు వీటిని ఎలా ఉపయోగిస్తారని ఆయన నిలదీశారు. ఈ కాల్పుల్లో బోనాలపల్లిలో అమృతమ్మ అనే వృద్ధురాలికి బుల్లెట్ గాయం అయినట్లు పేర్కొన్న కౌశిక్ రెడ్డి.. అది తెలియక ఆమె రాయి తగిలిందని భావించినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఈ విషయం బయటికి పొక్కకుండాపోలీసులుప్రయత్నాలుచేస్తున్నారనివ ండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. రాష్ట్ర హోం శాఖ మంత్రిగా ఉన్నారని పేర్కొన్న కౌశిక్ రెడ్డి.. అసలు హోం శాఖలో ఏం జరుగుతుందో తెలుసా అంటూ ప్రశ్నించారు.



ప్రైవేట్ వ్యక్తులు.. తుపాకులు కాల్చడంపై కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. ఒకవేళ తాను చేసిన ఆరోపణలు అసత్యాలు అని నిరూపిస్తే.. తాను తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి.. రాజకీయాల నుంచిశాశ్వతంగాతప్పుకుంటానని ప్రకటించారు. ఐపీఎస్ అసోసియేషన్ మరి ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదని కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు.వికాస్ అగర్వాల్ అనే ఐఆర్ఎస్ అధికారి ప్రభుత్వం ఇచ్చిన ఇన్నోవా క్రిస్టా కారును ఓ ప్రైవేట్ వ్యక్తికి ఇచ్చి పంపించారని..ఇలాంటికొందరుఉన్నతాధికారుల కారణంగా మొత్తం వ్యవస్థకు చెడ్డపేరు వస్తుందని కౌశిక్ రెడ్డి తెలిపారు. తాను భయపడే వ్యక్తిని కాదని.. కరీంనగర్ సీపీ తనను బెదిరించలేదని పేర్కొన్నారు. సీపీకి ఇంటెలిజెన్స్ ఉంటే.. తనకు లక్షలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు సమాచారం ఇచ్చేవాళ్లు కౌశిక్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# జీవనోపాధులను దెబ్బతీస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



**రామన్నపేట, మార్చి 17 :** ప్రజల జీవనోపాధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దెబ్బతిస్తున్నాయని సిపిఐ రామన్నపేట మండల కార్యదర్శి ఉట్కూరు నరసింహ అన్నారు. రామన్నపేటలోని సుభాష్ సెంటర్ వద్ద సిపిఐ కేంద్ర, రాష్ట్ర పార్టీల పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రపంచ వ్యాప్తంగా అమెరికా సామ్రాజ్యవాద మొండి నిర్ణయాలకు వ్యతిరేకంగా ముందస్తు నిర్ణయాలు తీసుకోకుండా దేశ ప్రజలను అయోమయంలోకి నెట్టి గ్యాస్ ఇతర నిత్యావసర ధరలు పెంచడాన్ని నిరసిస్తూ మంగళవారం సుభాష్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. యుద్ధ వాతావరణం ఏర్పడినప్పుడు ఎగుమతులు, దిగుమతుల విషయంలో దేశానికి అవసరమైన పెట్రోల్, డీజిల్, గ్యాస్ దిగుమతులను ముందస్తుగానే గుర్తించి తగిన నిల్వలను ఏర్పాటు చేయకుండా దేశ వ్యాప్తంగా ప్రజల జీవనోపాధులు దెబ్బ తినే విధంగా చేశారన్నారు. గ్యాస్ కొరతను ముందస్తుగా గుర్తించకుండా కాలయాపన చేసి నిర్లక్ష్యంతో ప్రజలకు నానా ఇబ్బందులు సృష్టించారని దుయ్యబట్టారు.అమెరికా ఇరాన్ పై చేస్తున్న దాడిని ఖండించి శాంతి వాతావరణం నెలకొనేలా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రైల్వే లైన్ భూసేకరణపై జేసీతో సమావేశం

**కారేపల్లి, మార్చి 17 :** డోర్నకల్– భద్రాచలం రోడ్ రైల్వే లైన్ డబ్లింగ్ పనుల కోసం భూ సేకరణ చేసిన భూములకు రేటు విషయంలో చర్చించేందుకు ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి సింగరేణి గ్రామానికి చెందిన భూ నిర్వాసితులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్వాసితులు కోరిన రేటును నిర్ణయించేందుకు అధికారులు అంగీకరించకపోవడంతో చర్చలు కొలిక్కి రాలేదు. వ్యవసాయ భూమికి ఎకరానికి రూ.91 లక్షల చొప్పున, ఇళ్ల స్థలాలకు గజానికి రూ.20 వేల చొప్పున పరిహారం చెల్లించాలని బాధితులు అధికారులను కోరారు. ఆ రేటు సాధ్యపడధని అధికారులు తేల్చివేస్తూ వ్యవసాయిబాధితుడి ఇంటికి ఆర్ అండ్ బి అధికారుల ఎస్టిమేషన్ అదనంగా కల్పించే పరిహారంతో రూ.46 భూమికి ఎకరానికి రూ.18 లక్షలు, ఇళ్ల స్థలాలకు గజానికి రూ.6,300 చెల్లిస్తామని స్పష్టం చేశారు. నిర్మించిన ఇళ్ల విషయంలో మున్నీర్ అనే బాధితుడి ఇంటికి ఆర్ అండ్ బి అధికారుల ఎస్టిమేషన్ అదనంగా కల్పించే పరిహారంతో రూ.46 లక్షలు వస్తాయని ఉదాహరిస్తూ అధికారులు ప్రకటించారు.

# 'పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండండి' రోహిత్ రెడ్డిపై బీఆర్ఎస్ అధిష్ఠానం చర్యలు

**హైదరాబాద్, మార్చి 17:** భారత రాష్ట్రసమితిపార్టీఒకబాధ్యతాయుతమైన రాజకీయ సంస్థగా చట్టపరమైన నిబంధనలు, నైతిక విలువలను పాటించడంలో కట్టుబడి ఉందని తెలిపారు. అక్రమ కార్యకలాపాలు, ముఖ్యంగా మాదక ద్రవ్యాల వినియోగం లేదా వాటితో ఏ విధమైన సంబంధం కలిగి ఉండటాన్ని పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. రోహిత్ రెడ్డి ప్రమేయంపై వచ్చిన ఆరోపణలు పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉండటంతో ఈ విషయాన్ని పార్టీ అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నట్లుపేర్కొన్నారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు షోకాజ్ నోటీసు జారీ చేస్తున్నట్లువెల్లడించారు. నోటీసు అందిన తేదీ నుంచి ఏడు రోజుల్లోపు స్పష్టమైన, సమగ్ర లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని రోహిత్ రెడ్డిని ఆదేశించారు.నోటీసు లేకుండానే తగిన క్రమశిక్షణా చర్యలు : ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకునే వరకు పార్టీ కార్యక్రమాలు, అధికారిక కార్యకలాపాల్లో రోహిత్?రెడ్డి పాల్గొనకుండా ఉండాలని కూడా ఆదేశాలు ఇచ్చామని భరత్ కుమార్ పేర్కొన్నారు. నోటీసుకు గడువులోగా సంతృప్తికరమైన వివరణ సమర్పించకపోతే పార్టీ రాజ్యాంగం, నియమావళి ప్రకారం ఎటువంటి అదనపు నోటీసు లేకుండానే తగిన క్రమశిక్షణా చర్యలు



తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు.ప్రత్యేక విచారణ బృందం సిట్ ఏర్పాటు గతంలో ఎవరైనా ప్రముఖులు ఇక్కడికి వచ్చారా? వస్తే వారికి ఎలాంటి పార్టీ ఇచ్చారు? ఇదే తరహాలో ఎన్ని పార్టీలు జరిగాయి? అన్న కోణంలో సిట్ విచారణ చేసే అవకాశం ఉంది. డ్రగ్స్ దందాతో పాటు దుబాయ్‌కు ఉన్న సంబంధాలపై సిట్ ఆరా తీయనుంది. అంతర్జాతీయ డ్రగ్స్ మాఫియాతో నిందితులకు ఏమైనా పరిచయాలు ఉన్నాయా? అన్న లింకులపైనా సిట్ బృందం ఫోకస్ చేయనుంది. సిట్ ఏర్పాటు చేయాలన్న నిర్ణయంతో ఈ కేసులో మరికొంతమంది రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందా? అన్న ఉత్కంఠ నెలకొంది.

RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైద్రాబాద్ ఎస్టేట్

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

తెలుగు దిన పత్రిక

## 18 నుంచి దివ్యాంగులకు ఉచిత బస్సు



**అమరావతి, మార్చి 17**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సదుపాయం ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. 'దివ్యాంగ శక్తి' పథకం పేరుతో బుధవారం నుంచి దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గుంటూరు బస్టాండ్ ఆవరణలో ప్రారంభిస్తారు. దివ్యాంగుల్ని ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తారు. ఇప్పటి వరకు దివ్యాంగులకు 50 శాతం ఛార్జీతో ఈ ఐదు రకాల బస్సుల్లో ప్రయాణానికి అనుమతించార. కానీ ఇకపై దివ్యాంగులకు జీరో ఫేర్ టికెట్ జారీచేస్తారు. దివ్యాంగులకు ఇప్పుడున్నట్లుగానే 50 శాతం రాయితీతో నాన్ స్టాప్, ఇంటర్ స్టేట్, అల్ట్రా డీలక్స్, సప్తగిరి ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణించే సదుపాయం కొనసాగుతుంది. దివ్యాంగ శక్తి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణానికి సంబంధించి.. దివ్యాంగులకు ఆర్టీసీ బస్‌పాస్ కౌంటర్లలో నేటి నుంచి పాస్‌లు జారీ చేస్తున్నారు. కొత్తగా పాస్ తీసుకోవాలంటే.. సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డులతో బస్‌పాస్ కౌంటర్‌కు వెళితే బస్ పాస్ ఇస్తారు. ఒకవేళ గతంలో 50 శాతం రాయితీ వర్తించే పాస్ ఉన్నవాళ్లు ఆ పాస్‌తోనే ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తారు. ఆ పాస్ గడువు ఉన్నంత వరకు కొనసాగుతుంది. ఆర్టీసీ డిజిటల్ పాస్ పొందే సౌకర్యం కూడా కల్పించింది. దీని కోసం మొబైల్ యాప్ ద్వారా కూడా డిజిటల్ పాస్ తీసుకోవచ్చు. ఏపీఎస్ఆర్టీసీ మొబైల్ యాప్ ద్వారా సదరం ఐడీ నంబరును నమోదు చేస్తారు. అయితే పాస్ కోసం నామమాత్రపు ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లిస్తే చాలు క్యూఆర్ కోడ్‌తో కూడిన డిజిటల్ పాస్ జారీ చేస్తారు.

# సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నా

**గుంటూరు/విశాఖపట్నం, మార్చి 17:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నానని గుంటూరు నగర మేయర్‌కోవెలమూడి రవీంద్ర తెలిపారు. నగరంలోని 57 డివిజన్లను కులాలు, మతాలకు అతీతంగా అభివృద్ధి చేశామన్నారు. నేటి(మంగళవారం)తో నగర పాలక సంస్థ పాలక వర్గం పదవీ కాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో మంగళవారం గుంటూరులో మేయర్ కోవెలమూడి రవీంద్ర విలేకర్లతో మాట్లాడుతూ.. కార్పొరేషన్ 10 నెలల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. పాలనా పరంగా తనకు ప్రతి ఒక్కరూ సహకరించారన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలో రూ.200 కోట్ల పనులకు నిధులు మంజూరు చేశామని పేర్కొన్నారు. అలాగే పశ్చిమ నియోజకవర్గ పరిధిలో రూ.279 కోట్లతో అభివృద్ధి జరిగిందని వివరించారు. రహదారులు, మురికి కాలువలపై దృష్టి సారించి వాటిని పూర్తి చేశామని రవీంద్ర తెలిపారు. మూడో ఫేజ్ ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన వారికి తాను మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే నష్ట పరిహారాన్ని చెల్లించామన్నారు. మార్చి 31 నాటికి శంకర్ విలాస్ బ్రిడ్జి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కొల్లి శారదా మార్కెట్ టెండర్లలో చరిత్ర సృష్టించామని ఆయన గుర్తు చేశారు. చిత్తశుద్ధితో పని చేస్తా: లాశ్రీనివాసరావు(బుధవారం) నుంచి నిత్యం ప్రజల్లో ఉంటానని విశాఖపట్నం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు తెలిపారు. సీఎం చంద్రబాబు ఎటువంటి బాధ్యత అప్పగించినా చిత్తశుద్ధితో పని చేస్తానన్నారు. నగర మేయర్‌గా 11 నెలల పాటు తనకు సేవచేసే అవకాశం కల్పితాను నాలుగేళ్ల పాటు పని చేశానన్నారు. టీడీపీ ంచినందుకు ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు చెప్పారు. నగర పాలక సంస్థ మేయర్‌గా పదవీ కాలం నేటి(మంగళవారం)తో ముగియనుంది. ఈ నేపథ్యంలో పీలా శ్రీనివాసరావు విలేకర్లతో మాట్లాడుతూ.. టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా, జీవీఎంసీ ప్రతిపక్ష నేతగా తాను నాలుగేళ్ల పాటు పని చేశానన్నారు. టీడీపీ తరఫున తొలి జీవీఎంసీ మేయర్ తనేనని ఈ



సందర్భంగా గుర్తు చేసుకున్నారు శ్రీనివాసరావు. మేయర్‌గా పనిచేసే అవకాశం తనకు ఇచ్చినందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తన హయాంలో రూ.760 కోట్ల అభివృద్ధి పనులు చేశానని వివరించారు. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అనుసంధానం చేసే విధంగా రహదారులను అభివృద్ధి చేశానని చెప్పారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని.. ఈ ముగ్గురికి ప్రథమ పౌరుడిగా తనకు స్వాగతం పలికే గొప్ప అవకాశం కలిగిందని గుర్తు చేసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీతో స్వయంగా ముచ్చటించిన క్షణాలు తనకు మంచి జ్ఞాపకంగా నిలిచాయని పీలా శ్రీనివాసరావు సంతోషం వ్యక్తం చేశారు.

# మిషన్ మోడ్‌లో మున్సిపాలిటీల అభివృద్ధి: మంత్రి నారాయణ

**విశాఖపట్నం, మార్చి 17:** గాజువాకలో మంత్రి నారాయణ(మంగళవారం) ఉదయం పర్యటించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గాజువాక జోన్‌లోని గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను పరిశీలించారు. అలాగే 76వ వార్డులోని హెచ్‌బీ కాలనీలో అల్లూరి సీతా రామరాజు పార్క్‌ను మంత్రి ప్రారంబించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. నగరంలో డంపింగ్ యార్డు అవసరం లేకుండా ఎప్పటికప్పుడు చెత్తను వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కు తరలిస్తున్నామని తెలిపారు. గాజువాకలో 4.75 ఎకరాల విస్తీర్ణంలో అన్ని రకాల వసతులతో పార్క్‌ను ప్రారంభించామని చెప్పారు. గత ప్రభుత్వం మున్సిపల్ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసిందని మంత్రి విమర్శించారు. మున్సిపాలిటీల్లో ప్రజలు కట్టిన



పన్నులను ఇతర అవసరాలకు మళ్లించేసిందన్నారు. గత ప్రభుత్వం పక్కదారి పట్టించిన 1700 కోట్ల రూపాయల నిధులు ఇంకా మున్సిపాలిటీలకు రాలేదని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీల నిధులు అక్కడే ఖర్చు చేసేలా గ్రీన్ ఛానల్ తీసుకొచ్చామని వివరించారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ తాగునీరు అందించేందుకు రూ.14 వేల కోట్లతో టెండర్లు పిలిచామని చెప్పారు. రాబోయే రెండేళ్లలో మున్సిపాలిటీల్లో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. రూ.5000 కోట్లతో పలు నగరాల్లో పక్కా డ్రెయిన్లు నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. కేంద్రం నుంచి వచ్చే మరో రూ.4000 కోట్లతో తాగునీరు, డ్రెయిన్లు, రోడ్లు, లైట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మిషన్ మోడ్‌లో మున్సిపాలిటీలను అభివృద్ధి చేసేలా ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్‌పై రైట్స్ సంస్థతో కేంద్రం సర్వే చేయిస్తోందని... నివేదిక వచ్చిన తర్వాత కేంద్రంతో మాట్లాడి ప్రాజెక్ట్ చేపడతామని మంత్రి నారాయణ వెల్లడించారు.

## పాఠశాలలో మంత్రి లోకేశ్ ఆకస్మిక తనిఖీ.. పరుగులు పెట్టిన అధికారులు



**విజయవాడ, మార్చి 18:** మైలవరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాసిరకం భోజనం అంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ స్వయంగా రంగంలోకి దిగారు. మంగళవారం ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో తారక రామానగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వడ్డిస్తున్న భోజనంపై విద్యార్థులను మంత్రి లోకేశ్ ఆరా తీశారు. 'భోజనం రోజూ బాగోవడం లేదా? ఆ ఒక్క రోజే బాగోలేదా?' అంటూ విద్యార్థులను ఈ సందర్భంగా ప్రశ్నించారు. పాఠశాలలో భోజనం బాగుంటుందంటూ మంత్రికి బదులిచ్చారు విద్యార్థులు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. ఆ తర్వాత సమీపంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రాన్ని సైతం ఆయన సందర్శించారు. అందులోని చిన్న పిల్లలతో లోకేశ్ ముచ్చటించారు. ఆ తర్వాత పాఠశాల స్థితిగతులపై మైలవరం ఎంఈవో, హెడ్‌మాస్టర్‌తో లోకేశ్ మాట్లాడారు. ఆ క్రమంలో తనతో పాటు తెచ్చిన నివేదికపై ఎంఈఓతో లోకేశ్ చర్చించినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారులు, పార్టీ శ్రేణులుకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే మంత్రి లోకేశ్ ఈ పాఠశాలను సందర్శించారు. లోకేశ్ పర్యటనపై మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కూ ఎలాంటి సమాచారం అందలేదని తెలుస్తోంది. మంత్రి లోకేశ్ రాకను తెలుసుకున్న విద్యా శాఖ అధికారులు మైలవరానికి పరుగులు తీశారు.

## వైసీపీ ఇన్‌చార్జ్ వీరంగం.. భయాందోళనలో ప్రజలు

**బాపట్ల, మార్చి 17:** గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు స్పష్టమైన తీర్పు ఇవ్వడంతో.. వైసీపీ అధికారానికే కాదు.. ప్రతిపక్షా హోదాకి సైతం దూరమైంది. అయినా ఆ పార్టీ నేతల్లో ఇంకా దుందుడుకు స్వభావం తగ్గలేదనే ప్రచారం సర్వత్రా వినిపిస్తోంది. తాజాగా బాపట్ల జిల్లాలో ఆ పార్టీ శ్రేణులు మరోసారి రెచ్చిపోయారు. రేపల్లెలో స్థానిక వైసీపీ ఇన్‌చార్జ్ పీతా నాగ మోహన్ కృష్ణ హల్‌చల్ చేశారు. పట్టణంలో తమ పార్టీకి చెందిన ఫ్లెక్సీల తొలగింపుతో మున్సిపల్ సిబ్బందిపై ఆయన నిప్పులు చెరిగారు. తన అనుచరులతో కలిసి రేపల్లెలో రప్పా రప్పా అంటూ ఆయన భారీ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అదే సమయంలో పట్టణ



రహదారుల్లో కనిపించిన టీడీపీ ఫ్లెక్సీలను వైసీపీ కేడర్ చించేసింది. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులను పట్టణ సీఐ అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆయనపై సైతం వైసీపీ శ్రేణులు దురుసుగా ప్రవర్తించారు. నీ అంతు చూస్తానంటూ సీఐకి వైసీపీ ఇన్‌చార్జ్ వార్నింగ్ ఇచ్చారు. దీంతో రేపల్లె పట్టణ ప్రజల్లో ఒక విధమైన భయాందోళనలు నెలకొన్నాయి.

# దివ్యాంగ శక్తి పథకం ప్రారంభానికి సర్వం సిద్ధం

**అమరావతి, మార్చి 17:** ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ తీసుకు వచ్చిన స్త్రీ శక్తి పథకం విజయవంతమైంది. తాజాగా రాష్ట్రంలోని దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ దివ్యాంగ శక్తి పథకాన్ని కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చింది. ఈ పథకాన్ని రేపు అంటే బుధవారం.. ఉగాది పండగ కానుకగా సీఎం చంద్రబాబు నాయుడు మంగళగిరిలో ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేశ్, ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొనున్నారుఈ పథకం ప్రారంభించిన తర్వాత.. దివ్యాంగులతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, లోకేశ్, మాధవ్‌తదితరులుఆబస్సులోప్రయాణించనున్నారు. అనంతరం దివ్యాంగులకు సీఎం చంద్రబాబు ఆత్మీయ విందు ఇవ్వనున్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో బుధవారం దివ్యాంగ శక్తి పథకాన్ని ఎమ్మెల్యేలుప్రారంభించనున్నారు. అనంతరం ఆర్టీసీ బస్సులలో దివ్యాంగులతో కలిసి వారు ప్రయాణించనున్నారు. ఆ తర్వాత దివ్యాంగులతో కలిసి ప్రజా ప్రతినిధులు భోజనరేయనున్నారు. ఉగాదికానుకగా..రాష్ట్రంలోని 11.16 లక్షల మంది దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ఉగాది కానుకగా ఈ పథకాన్ని ప్రారంభించనుంది. ఈ దివ్యాంగ శక్తి పథకం ద్వారా 12.76 లక్షల మంది దివ్యాంగులతోపాటు వారి వెంట వచ్చే సహాయకులకు లబ్ధి చేకూరనుంది. ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు సహాయకులుగా వచ్చే వారికి 50 శాతం టిక్కెట్ రాయితీని ఈ



పథకం ద్వారా కల్పించనుంది. స్త్రీ శక్తి బస్సుల్లో దివ్యాంగులు..40 శాతం వైకల్యం దాటిన దివ్యాంగులకు ఈ పథకం వర్తించనుంది. 4 నుంచి 21 వర్గాల దివ్యాంగులకు ఈ 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రభుత్వం విస్తరించింది. ఈ పథకం అమలు కోసం ఏడాదికి రూ.207 కోట్లను ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించనుంది. స్త్రీ శక్తి బస్సుల్లో దివ్యాంగులకు ఉచితంగా ప్రయాణించే వెసులుబాటును కూటమి ప్రభుత్వం కల్పించింది. స్త్రీ శక్తి పథకం ద్వారా..ఇప్పటికే స్త్రీ శక్తి పథకం ద్వారా 52 కోట్లకు పైగా మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు రూ.1,826 కోట్లకుపైగా ఖర్చును ప్రభుత్వం భరిస్తుంది. డిసెంబర్ 3వ తేదీ దివ్యాంగుల దినోత్సవం. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్య పథకాన్ని చేపట్టనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఉగాది పండగకు ఒక రోజు ముందు ఈ దివ్యాంగ శక్తి పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించనుంది.

# మత్స్యకారులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**నెల్లూరు:** జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ అభివృద్ధిపై కలెక్టరేట్‌లో మత్స్యకార నేతలతో సమావేశం నిర్వహించారు. ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరాలను మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఈ సమావేశంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, కళ్యాణ్ చక్రవర్తి తదితరులు హాజరయ్యారు. రూ.2500 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. జువ్వలదిన్నెలో ఏర్పడుతున్న సాగర్ డిఫెన్స్ ప్రాజెక్ట్ మత్స్యకారులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు రూ.2500 కోట్ల పెట్టుబడులు రానున్నాయని, స్థానికంగా పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు ఉంటాయని చెప్పారు. మత్స్యకారులు కేవలం వృత్తిపరంగా మాత్రమే కాకుండా పారిశ్రామికవేత్తలుగానూ ఎదగాలని సూచించారు. ఇందుకోసం 125 ఎకరాల భూమిని అందుబాటులో ఉంచి పార్కులు ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వెల్లడించారు. వైసీపీ నేతల అపోహలు సృష్టిస్తున్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై మత్స్యకారులలో ఉన్న అనుమానాలను సమావేశంలో నివృత్తి చేసినట్లు మంత్రి తెలిపారు. మంచి ప్రాసెసింగ్ చేసిన చేపల ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని, దీని ద్వారా మత్స్యకారులకు అధిక లాభాలు చేకూరుతాయని చెప్పారు. సాగర్ డిఫెన్స్ కంపెనీ కొంత భూమినే కోరిందని,



మిగిలిన ప్రాంతం మత్స్యకారుల ప్రయోజనాలకే వినియోగిస్తామని స్పష్టం చేశారు. అదే సమయంలో వైసీపీ నేతలు ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని మంత్రి విమర్శించారు. పరిశ్రమలు రావడం వల్ల యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, గత పాలనలో పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయని ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో పరిశ్రమలు తిరిగి వస్తున్నాయన్నారు. మత్స్యకారులకు చంద్రబాబు కానుక..ఎమ్మెల్యే వెంకటకృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. ఫిషింగ్ హార్బర్‌లు.. మత్స్యకారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన గొప్ప కానుక అని అన్నారు. హార్బర్‌లకు అనుసంధానంగా పరిశ్రమలు రావాలని ప్రస్తుత ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. సాగర్ డిఫెన్స్ ప్రాజెక్ట్‌ను తీసుకువచ్చి నందుకు చంద్రబాబు, నారా లోకేశ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ఉద్దేశం లేదు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ.. కృష్ణపట్నం పోర్టుకు ప్రత్యామ్నాయంగా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఏర్పడిందని, దీనికి అనుబంధంగా అనేక పరిశ్రమలు రానున్నాయని చెప్పారు. త్వరలోనే ఈ హార్బర్ పూర్తిస్థాయిలో మత్స్యకారులకు అందుబాటులోకి రానుందని తెలిపారు. వైసీపీ ఆరోపిస్తున్నట్లు హార్బర్‌ను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. మత్స్యకారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, వారికి న్యాయం జరిగేలా చూస్తామని నాయకులు హామీ ఇచ్చారు.

## నిందితులను కాపాడేందుకేనా ఈ డ్రామా

**అమరావతి, మార్చి 17:** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై మంత్రి అనగాని సత్యప్రసాద్(తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మాజీ మంత్రి వివేక హత్య కేసులో నిందితులను కాపాడేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సొంత బాబాయ్ హత్య కేసులో నిందితులతో ప్రెస్‌మీట్లు పెట్టించడం జగన్ దిగజారుడుతనానికి పరాకాష్ఠ అని విమర్శించారు. 'అబద్ధాల పునాదుల మీద పుట్టిన పార్టీ వైసీపీ.. బాబాయ్‌ను చంపింది ఎవరో తెలిసినా సాక్ష్యాలు చెరిపేయడమే మీ పనా?' అని ప్రశ్నించారు. గుండెపోటు థియరీ నుంచి గొడ్డలి వేటు వరకు గంటకో మాట మార్చిన 'జగన్నాటకం' గూగుల్ టేకవుట్‌లో బట్టబయలైందని మంత్రి వ్యాఖ్యానించారు. సీబీఐ విచారణ వద్దని, నిందితుడు అవినాశ్ రెడ్డిని కాపాడటానికి బాంబులతో బెదిరిస్తున్నారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయం కోసం పోరాడుతున్న వివేకా కన్నకూతురు



సునీతమ్మపై అక్రమ సంబంధాల ముద్ర వేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీబీఐ కావాలన్నారు.. అధికారంలోకి వచ్చాక సీబీఐని తరిమికొట్టారు, ఇదేనా మీ నీతి' అంటూ మంత్రి విరుచుకు పడ్డారు. హత్య జరిగిన చోట రక్తపు మరకలను చెరిపేసి ఇంకో రకంగా చిత్రీకరించిన చరిత్ర జగన్ మోహన్ రెడ్డిది అంటూ మంత్రి వ్యాఖ్యానించారు. 'హత్య కేసును ఆస్తి, అక్రమ సంబంధాల వైపు తిప్పడం.. అసలు నిందితులను కాపాడేందుకేనా డ్రామా?' అని ప్రశ్నించారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# అరుణాచలం, పళని సహా ప్రముఖ క్షేత్రాల దర్శనం స్పెషల్ ఆఫర్

**అమరావతి :** ఏపీఎస్ఆర్టీసీ ప్రయాణీకుల కోసం కీలక నిర్ణయం తీసుకుంది. వేసవి సెలవుల వేళ బంపరాఫర్ ప్రకటించింది. దక్షిణాదిన ప్రముఖ ఆలయాల సందర్శన వీలుగా కొత్తగా ప్యాకేజీ ఖరారు చేసింది. మొత్తం 8 రోజుల పాటు కొనసాగే ఈ ప్యాకేజీ కింద సందర్శించే ఆలయాలను ప్రకటించారు. ఇదే సమయంలో సూపర్ లగ్జరీ బస్సులో, టీవీ సౌకర్యంతో ఈ టూర్ కొనసాగుతుందని వెల్లడించింది. పూర్తి ప్యాకేజీ వివరాలను ఆర్టీసీ అధికారులు ప్రకటించారు.ఏపీ నుంచి దక్షిణాదిన ఉన్న ప్రముఖ ఆలయాల సందర్శన కోసం ఆర్టీసీ ప్రత్యేక ప్యాకేజీని తాజా గా ప్రకటించింది. రావులపాలెం నుంచి తమిళనాడు, కేరళలోని పలు ఆలయాలు ఈ ప్రయాణం లో దర్శించుకునే విధంగా టూర్ ప్రణాళిక ఖరారు చేసారు. జాబితాలో ప్రముఖ శైవక్షేత్రాలైన అరుణాచలం, రామేశ్వరం ఆలయాలు ఉన్నాయి. ఈ టూర్ లో కాంచీపురం : శ్రీ కామాక్షిదేవి శక్తి పీఠం (తమిళనాడు), అరుణాచలం : శ్రీ అరుణాచలేశ్వర స్వామి ఆలయం, పళని : శ్రీ సుబ్రహ్మణ్యే శ్వరస్వామి ఆలయం, కోయంబత్తూర్ : శ్రీ ఆదియోగి(ఇషా) (తమిళనాడు), గురువాయర్ : శ్రీ కృష్ణ ఆలయం (కేరళ), త్రివేంద్రం : శ్రీ అనంతపద్మనాభ స్వామి (కేరళ), మధురై : శ్రీ మధురమీనాక్షి ఆలయం (తమిళనాడు), శ్రీవిల్లిపుత్తూరు : శ్రీ గోదాదేవి ఆలయం ఉన్నాయి.వీటితో పాటుగా కుర్తాళం : శ్రీ కుట్రాళేశ్వరుడు శివుడు (తమిళనాడు), టెంకాశి : శ్రీ కాశీ విశ్వేశ్వరుడు (తమిళనాడు), రామేశ్వరం : శ్రీ రామేశ్వర జ్యోతి లింగం (తమిళనాడు), శ్రీరంగం : శ్రీ రంగనాథ ఆలయం (తమిళనాడు), తంజావూరు : శ్రీ బృహదేశ్వర ఆలయం (తమిళనాడు), కుంభకోణం :




శ్రీ విష్ణుదేవుడు, నవగ్రహదేవాలయం సందర్శన ఉంటుందని వెల్లడించారు. ఇక.. ఈ యాత్ర మార్చి 20న ప్రారంభమై 28వ తేదీన ముగుస్తుంది. టూర్ ప్యాకేజీలో భాగంగా ఉదయం అల్పహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి అల్పాహారం అందిస్తారు. టికెట్ ఛార్జీ రూ.9900 గా అధికారులు వెల్లడించారు. పూర్తి వివరాల కోసం ఆర్టీసీ విచారణాధికారి 9959225549 నెంబర్ కు కాల్ చేసి పూర్తి సమాచారం తెలుసుకోవచ్చని ప్రకటించారు.

# సిలిండర్ పొందాలంటే ఇక తప్పని సరిగా.. ప్రభుత్వం తాజా ఆదేశాలు

**అమరావతి :** వంట గ్యాస్ సరఫరా పైన ప్రభుత్వం నిరంతం సమీక్ష చేస్తోంది. గృహ వినియోగానికి గ్యాస్ సరఫరా లో ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ కొనసాగుతోంది. కమర్షియల్ సిలిండర్ల కొరత కారణంగా పలు ప్రాంతాల్లో హోటళ్లు మూ సివేసారు. గృహ వినియోగానికి గ్యాస్ సరఫ రాలో ప్రాధాన్యత ఇస్తున్నారు. అందులో భాగ ంగా బ్లాక్ మార్కెటింగ్ అరికట్టేందుకు గ్యాస్ సిలిండర్ పొందాలంటే ఇక నుంచి ఖచ్చితంగా అమలు చేయాల్సిన విధానం పైన ప్రభుత్వం తాజా ఆదేశాలు ఇచ్చింది.ఏపీలో వంట గ్యాస్ కొరత పైన ప్రభుత్వం నిరంతరం సమీక్ష చేస్తోంది. ఎక్కడా గృహ వినియోగానికి ఇబ్బంది లేకుండా చర్యలు సూచిస్తోంది. అందులో భాగంగా కేంద్రం నిబంధనల ప్రకారం గ్యాస్ బుకింగ్ చేయగానే ఓటీపీ వస్తుందని, నూటికి నూరు శాతం ఓటిపీ ఉంటేనే గ్యాస్ సిలిండర్ డెలివరీ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశిం చారని మంత్రి కేశవ్ వెల్లడించారు. దీంతో బ్లాక్ మార్కెట్ ను, అధిక ధరలు వసూళ్లు కు పాల్పడకుండా ఈ విధానం ఉపయో గకరంగా ఉంటుందని వివరించారు. గృహ వినియో గానికి సంబంధించిన వంట గ్యాస్‌పై యుద్ధ ప్రభావం ఏమాత్రం పడకుండా... సిలిండర్ల సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని



ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదే శించారు. ఆస్పత్రులు, స్కూళ్లు, దేవాల యా లకు ఇబ్బంది రాకుండా నిరంతర సరఫరా ఉం డాలని సూచించారు. గతంలో మాదిరిగానే బుక్ చేసిన ఒకటిన్నర రోజు ల్లోనే సిలిండర్ అందించగలిగితే... ప్రజల్లో గ్యాస్ సరఫరా విష యంలో ఆందోళన ఉండదని, ఎల్పీజీ సరఫరా విషయంలో ప్రజల్లో ఆందోళనలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశిం చారు. ఆర్టీజీఎస్ నుంచి రాష్ట్రంలోని ఎల్పీజీ నిల్వలు, బుకింగ్, సరఫరా వంటి అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు.

ప్రభుత్వం సమీక్ష... సరఫరా పై కీలక చర్యలురాష్ట్రంలో ఎల్పీజీ నిల్వలు, సరఫరా వంటి అంశాలపై పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో 17,209 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ స్టాక్ అందుబాటులో ఉందని ఉన్నతాధికారులు వివరించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీఎల్ సంస్థలకు చెందిన 1154 ఏజెన్సీల నుంచి గ్యాస్ సరఫరా అవుతోందని అధికారులు వెల్లడించారు. ఎల్పీజీ సిలిండర్లు బ్లాక్ మార్కె ట్‌కు తరలకుండా పటిష్ట చర్యలు చేప ట్టాలని ముఖ్యమంత్రి కంపెనీల ప్రతినిధులను ఆదేశిం చారు. ప్రతి వినియోగదారు నుంచి ఓటీపీ తీసుకునే విధానాన్ని అవలంబించడం ద్వారా డొమెస్టిక్ సిలిండర్లు దుర్వినియోగం కాకుండా చూస్తున్నామని అధికారులు చెప్పారు. హెచ్‌పీ సీఎల్ సంస్థ 90 శాతానికి పైగా ఓటీపీలతోనే గ్యాస్ సరఫరా చేస్తోందని, ఆ తర్వాత స్థానాల్లో బీపీసీఎల్, ఐఓసీఎల్ ఉన్నాయని అధికారులు తెలిపారు. ఓటీపీల విషయంలో ఏమైనా ఇబ్బం దులుంటే... స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల ద్వారా సమన వ్వయం చేసుకుంటూ ఆర్టీజీఎస్ నుంచి సాంకేతిక సాయాన్ని ఆయా గ్యాస్ సరఫరా కంపెనీలకు అందించే ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు సీఎంకు తెలిపారు.

గ్యాస్ డెలివరి విషయంలో సిలిండర్లు దుర్వినియోగం కాకుండా
టెక్నాలజీ ఉపయోగించి పని
చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# విశాఖ-భువనేశ్వర్ వందే భారత్ టైమింగ్స్ మార్పు ఈ 5 స్టేషన్లలో ఇలా

**విశాఖపట్నం :** విశాఖపట్నం-భువనేశ్వర్ మధ్య రాకపోకలు సాగించే వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు సమయాల్లో మార్పులు చోటు చేసుకు న్నాయి. ఈ రైలుకు ఐదు స్టేషన్లలో సమయాల్ని మారుస్తూ తూర్పు కోస్తా రైలు నిర్ణయం తీసు కుంది. మే 5వ తేదీ నుంచి ఈ కొత్త టైమింగ్స్ అమల్లోకి రాబోతున్నాయి. ప్రస్తుతానికి మాత్రం అమల్లో ఉన్న సమయాలే కొనసాగుతాయి. అలాగే ఈ ఐదు స్టేషన్లలో మాత్రమే టైమింగ్స్ మారుతున్నాయి. ఈ మార్పుల్ని ప్రయాణికులు గమనించాల్సి ఉంటుంది.తూర్పు కోస్తా పరిధిలో రాకపోకలు సాగించే విశాఖపట్నం-భువనేశ్వర్ వందే భారత్ ఎక్స్ ప్రెస్ (నం .20841)కి మొత్తం ఐదు స్టేషన్లలో సమయాల్ని మారుస్తున్నారు. ఇందులో ఇచ్ఛాపురంలో ప్రస్తుతం ఉదయం 7.18గా ఉన్న సమయాన్ని 7.13కి మార్చారు. అలాగే పలాసలో ప్రస్తుతం ఉన్న ఉదయం 8.18 సమయాన్ని కాస్తా 8 గంటలకు మార్చారు. తిరుగు ప్రయాణంలో భువనేశ్వర్ -విశాఖపట్నం వందే భారత్ ఎక్స్ ప్రెస్ (నం.20842)కి పలాసలో సమయాన్ని సాయంత్రం 6 గంటల నుంచి 5.50కి మార్చారు. అలాగే ఇచ్ఛాపురంలో సమయాన్ని



6.40 నుంచి 6.25కు మార్చారు.

అలాగే భువనేశ్వర్-విశాఖ వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలుకు ఖుర్దా రోడ్ లో 5.33గా ఉన్న సమయాన్ని మార్చలేదు. బలుగావ్ లో ఉదయం 6.23 నుంచి 6.13కు మార్చారు. బ్రహ్మపూర్ లో ఉదయం 7.05కు ఉన్న సమయాన్ని 6.55కు మార్చారు. తిరుగు ప్రయాణంలో విశాఖ-భువనేశ్వర్ వందే భారత్ రైలుకు బ్రహ్మపూర్ లో సమయాన్ని రాత్రి 7 గంటల నుంచి 6.40కు మార్చారు. బలుగావ్ లో 7.52గా ఉన్న సమయాన్ని 7.30కు మార్చారు. చివరిగా ఖుర్దా రోడ్ స్టేషన్ లో 8.57గా ఉన్న సమయాన్ని 8.30కు మార్చారు. మిగతా స్టేషన్ల సమయాల్లో మార్పులు లేవు.

# సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నా: మేయర్ రవీంద్ర

**గుంటూరు/విశాఖపట్నం, మార్చి 17:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నానని గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. నగరంలోని 57 డివిజన్లను కులాలు, మతాలకు అతీతంగా అభివృద్ధి చేశామన్నారు. నేటి(మంగళవారం)తో నగర పాలక సంస్థ పాలక వర్గం పదవీ కాలం ముగియనుంది.ఈ నేపథ్యంలో మంగళవారం గుంటూరులో మేయర్ కోవెలమూడి రవీంద్ర విలేకర్లతో మాట్లాడుతూ.. కార్పొరేషన్ 10 నెలల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. పాలనా పరంగా తనకు ప్రతి ఒక్కరూ సహకరించారన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలో రూ.200 కోట్ల పనులకు నిధులు మంజూరు చేశామని పేర్కొన్నారు. అలాగే పశ్చిమ నియోజకవర్గ పరిధిలో రూ.279 కోట్లతో అభివృద్ధి జరిగి ందని వివరించారు.రహదారులు, మురికి కాలువలపై దృష్టి సారించి వాటిని పూర్తి చేశామని రవీంద్ర తెలిపారు. మూడో ఫేజ్ ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో ఇళ్లు కోల్పోం యన వారికి తాను మేయర్‌గా బాధ్యతలు



చేపట్టిన వెంటనే నష్ట పరిహారాన్ని చెల్లించా మన్నారు. మార్చి 31 నాటికి శంకర్ విలాస్ బ్రిడ్జి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కొల్లి శారదా మార్కెట్ టెండర్లలో చరిత్ర సృష్టించామని ఆయన గుర్తు చేశారు.చిత్తశు ద్ధితో పని చేస్తా: పీలా శ్రీనివాసరావు

రేపటి (బుధవారం) నుంచి నిత్యం ప్రజల్లో ఉంటానని విశాఖపట్నం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు తెలిపారు. సీఎం చంద్రబాబు ఎటువంటి బాధ్యత అప్పగించినా చిత్తశుద్ధితో పని చేస్తానన్నారు. నగర మేయర్‌గా 11 నెలల పాటు తనకు సేవచేసే అవకాశం కల్పించి నందుకు ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు చెప్పారు. నగర పాలక సంస్థ మేయర్‌గా పదవీ కాలం నేటి(మంగళవారం)తో ముగియనుంది. ఈ నేపథ్యంలో పీలా శ్రీనివాసరావు విలేకర్లతో మాట్లాడుతూ.. టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా, జీవీఎంసీ ప్రతిపక్ష నేతగా తాను నాలుగేళ్ల పాటు పని చేశానన్నారు.

టీడీపీ తరపున తొలి జీవీఎంసీ మేయర్ తనేనని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు శ్రీనివాసరావు. మేయర్‌గా పనిచేసే అవకాశం తనకు ఇచ్చినందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తన హయాంలో రూ.760 కోట్ల అభివృద్ధి పనులు చేశానని వివరించారు. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అనుసంధానం చేసే విధంగా రహదారులను అభివృద్ధి చేశానని చెప్పారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని.. ఈ ముగ్గురికి ప్రథమ పౌరుడిగా తనకు స్వాగతం పలికే గొప్ప అవకాశం కలిగిందని గుర్తు చేసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీతో స్వయంగా ముచ్చటించిన క్షణాలు తనకు మంచి జ్ఞాపకంగా నిలిచాయని పీలా శ్రీనివాసరావు సంతోషం వ్యక్తం చేశారు.

# రైతుబజార్ కూరలు ఇక ఇంటికే, ఇలా చేస్తే చాలు అక్కడి ధరలకే అన్ని ఉత్పత్తులు




**అమరావతి :** ఇప్పటికే ఈ కామర్స్ ప్లాట్ ఫారాల ద్వారా కూరగాయలు ఇంటికి వస్తు న్నాయి. కాగా, కొత్తగా రైతు బజార్ల నుంచి ఇంటికి కూరగా యలు డోర్ డెలివరీ చేయనున్నారు. రైతుబజార్ల ధరలకే డోర్ డెలివరీ చేసేలా కొత్త సదుపాయం కల్పించారు. దీంతో.. కొత్తగా యాప్ ద్వారా రైతుబజార్ విని యోగ దారులకు అందు బాటులోకి వచ్చింది. తొలి గా ఈ విధానం పైలెట్ ప్రాజెక్టుగా విశాఖలో అమలు చేస్తున్న అధికారులు దశల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించనున్నారు.రైతు బజార్ నుంచి కూరగాయలు అక్కడి ధరలకే డోర్ డెలివరీ చేయనున్నారు. అందులో భాగంగా అటు రైతులకు, ఇటు వినియోగదారులకు కూడా లాభం చేకూర్చ డానికి ప్రభుత్వ సహకారంతో 'మాచి ంట్ సొల్యూషన్స్' అనే సంస్థ ముం దుకొచ్చింది. రైతు బజార్లను ఈ-కామర్స్ ప్లాట్‌ఫారంపైకి తీసుకువచ్చింది. బ్లింకిట్, బిగ్ బాస్కెట్ వంటి సంస్థలు ఎలాగైతే ఆన్‌లైన్‌లో కూరగాయలు, పండ్లను ఆర్డర్ తీసుకొని డోర్ డెలివరీ చేస్తున్నాయో అదే విధానంలో రైతుబ జార్ల నుంచి తాజా కూరగాయాలు, పండ్లు, ఇతర నిత్యవసరాలు సరఫరా చేయడానికి మాచింట్ సొల్యూషన్స్ అనే వెబ్‌సైట్, యాప్ రూపొందించింది. ఆ వెబ్‌సైట్ ఓపెన్ చేస్తే ఆరోజు రైతుబజార్లలో అందుబాటులో ఉన్న వ్యవసాయ ఉత్పత్తులు, వాటి ధరలు కనిపి స్తాయి.పైలెట్ ప్రాజెక్టు కింద అమలు.. దశల వారీగా విస్తరణఈ యాప్ ద్వారా వినియో గదారుల ఇళ్లకే కూరగాయలు, నిత్యావసరాలు సమకూరుస్తున్నారు. ఇప్పటికే విశాఖ, గుంటూరు, కాకినాడ జిల్లాల్లో ఆన్‌లైన్ రైతుబజార్లకు శ్రీకారం చుట్టగా, తాజాగా విజయవాడలోనూ యాప్ ద్వారా కార్యకలాపాలు ప్రారంభించారు. అందరికీ డీజీ రైతుబజార్ యాప్ వినియోగంపై అధికారులు ప్రచారం కల్పిస్తున్నారు. గూగుల్ ప్లే స్టోర్ నుంచి డీజీఆర్?బీ యాప్‌ను ముందుగా డౌన్‌లోడ్ చేసుకుని ఫోన్ నంబర్, చిరునామా వంటివి నమోదు చేయాల్సి ఉంటుంది. తర్వాత దగ్గర్లోని రైతుబజార్‌కు ఆర్డర్ చేస్తే నేరుగా కూరగాయలు ఇంటికే రానున్నాయి. కూర గాయలు, ఆకు కూరలు, కొన్ని నిత్యావసర వస్తువులు సైతం ఇంటి వద్దకే అందుతాయి. కనీసం వంద రూపాయలలోపు ఆర్డర్ వసూలు చేస్తారు.

# బంగాళాఖాతంపై ఆవర్తనం- ఏపీలో వర్షాలు



**అమరావతి :** ఎండలు మండిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఏపీకి తీపికబురు అందింది. బంగాళాఖాతం గగనతలంపై ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో నేడు పలు రాష్ట్రాల్లో వర్షాలు పడను న్నాయి. ఉత్తరాంధ్ర మొదలుకుని రాయ లసీమ వరకూ పలు జిల్లాల్లో చెదురుమదురు నుంచి ఓ మోస్తరుగా వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఆ సమ యంలో పిడుగులు పడే ప్రమాదం ఉందని సూచించింది.పశ్చిమ-మధ్య బంగా ళాఖాతం మీదుగా ఉత్తరాంధ్ర తీరానికి ఆనుకొని ఏర్పడిన ఉపరితల ద్రోణి కొనసా గుతోంది. ఇది చురుకుగా కదులుతోంది. ఇది మరింత విస్తరి ంచడానికి అనుకూల వాతా వర ణం నెల కొంది. ఉత్తరాంధ్రతో పాటు ఛత్తీస్ గఢ్, తెలంగాణ ఉత్తర ప్రాంతం మీదుగా ఇది విస్తరిస్తోంది. దీని ప్రభావంతో నేడు ఉత్త రాం ధ్ర జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి చెదురుమదురుగా ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది.ద్రోణి, నైరుతి దిశ నుంచి వీచే గాలుల ప్రభావంతో నేడు శ్రీకాకుళం, విజయ నగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారా మరాజు జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి. తీర ప్రాంతాల్లో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశాలు లేకపోలేదు.

అలాగే రాయలసీమ రీజియన్ లోని కర్నూలు, నంద్యాల, అనంతపురం, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ పేర్కొంది. అక్కడక్కడ పిడుగులు పడే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, బలమైన గాలులు వీస్తాయని పేర్కొంది.పిడుగులు పడే అవకాశం ఉన్నందున రైతులు, వ్యవసాయ కార్మికులు చెట్ల కింద ఆశ్రయం తీసుకోకూడదని హెచ్చరించింది. బలమైన గాలుల వల్ల కొమ్మలు విరిగిపడొచ్చని, సంస్థ పేర్కొంది.

# మిషన్ మోడ్‌లో మున్సిపాలిటీల అభివృద్ధి: మంత్రి నారాయణ




**విశాఖపట్నం, మార్చి 17:** గాజువాకలో మంత్రి నారాయణ ఈరోజు(మంగళవారం) ఉదయం పర్యటించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి పలు అభివృద్ధి పను లను ప్రారంభించారు. గాజువాక జోన్‌లోని గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను పరిశీలించారు. అలాగే 76వ వార్డులోని హెచ్‌బీ కాలనీలో అ ల్లూరి సీతారామరాజు పార్క్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారా యణ మాట్లాడుతూ.. నగరంలో డంపింగ్ యార్డు అవసరం లేకుండా ఎప్పటికప్పుడు చెత్తను వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కు తరలిసు న్నా మని తెలిపారు. గాజువాకలో 4.75 ఎకరాల విస్తీర్ణంలో అన్ని రకాల వసతులతో పార్క్‌ను ప్రారంభించామని చెప్పారు.గత ప్రభుత్వం మున్సిపల్ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసిందని మంత్రి విమర్శించారు. మున్సిపాలిటీల్లో ప్రజలు కట్టిన పన్నులను ఇతర అవసరాలకు మళ్లిం చేసిందన్నారు. గత ప్రభు త్వం పక్కదారి పట్టించిన 1700 కోట్ల రూపాయల నిధులు ఇంకా మున్సిపాలిటీలకు రాలే దని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీల నిధులు అక్కడే ఖర్చు చేసేలా గ్రీన్ ఛానల్ తీసుకొచ్చామని వివరించారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ తాగునీరు టెండర్లు పిలిచామని చెప్పారు.

# రైతులకు భారీ గుడ్ న్యూస్, పరిమితి రూ 5 లక్షలకు పెంపు



**అమరావతి :** రైతులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. ఆర్దికంగా వెసులుబాటు కలిగించే నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పార్లమెంట్ సమావేశాల్లో కీలక ప్రకటన చేసింది. ఇప్పటికే పీఎం కిసాన్ ద్వారా ప్రతీ ఏటా రైతులకు రూ 6 వేలు కేంద్రం అందిస్తోంది. ఇదే సమయంలో రైతుల రుణ పరిమితి పెంపు పైనా సానుకూల నిర్ణయం తీసుకుంది. దీంతో, ఇక నుంచి రైతులకు ఆర్దికంగా మరింత తోడ్పాటు అందుతుందని కేంద్రం పేర్కొంది.కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వేదికగా కీలక ప్రకటన చేసింది. రైతు సంక్షేమాన్ని కాంక్షిస్తూ కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా స్వల్పకాలిక వ్యవసాయ రుణ పరిమితిని రూ.3లక్షల నుంచి రూ. 5లక్షలకు పెం పుదల చేస్తూ 2025-26 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసు కున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖా సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. 2022 - 23 వార్షిక సంవత్సరం నుంచి పూర్తి వివరాలు ను లిఖిత పూర్వకంగా తెలిపిన మంత్రి సంబంధిత డేటాలో 2024-25 వార్షిక సంవ త్సరానికి ఆంధ్ర ప్రదేశ్‌లోని 26 జిల్లాల్లో మొత్తంగా 66,37,482 కిసాన్ క్రెడిట్ కార్డు ఖాతాలు ఉన్నట్లు తెలిపారు. ఆయా ఖాతాల ద్వారా రూ. 84522 కోట్ల మేర రుణాలను అందించడం జరిగిందన్నారు. అత్య ధికంగా తెలిపారు.

RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

హైదరాబాద్ ఎస్టేట్

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

తెలుగు దిన పత్రిక

# ఐపీఎల్ ప్రారంభం వేళ కావ్య మారన్ బిగ్ ట్విస్ట్, ఏం జరుగుతోంది

మరి కొద్ది రోజుల్లో ఐపీఎల్ 2026 ప్రారంభం కానుంది. ఈ సారి ఐపీఎల్ లో ా=ఎ పైన భారీ అంచనాలు ఉన్నాయి. టీ20 ప్రపంచ కప్ లో దుమ్ము లేపిన బ్యాటర్లు ఈ టీం లో ఉండటంతో... కొత్త లెక్కలు మొదలయ్యాయి. ఇదే సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. కెప్టెన్ ఎవరనే విషయంపై అనిశ్చితి కొనసాగుతోంది. టీ20 ప్రపంచ కప్ స్టార్ బ్యాటర్ కు బాధ్యతలు అప్పగించేందుకు తుది కసరత్తు జరుగుతోంది.





ఐపీఎల్ 2026 మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు కెప్టెన్ ఎవరనేది చర్చగా మారింది. ఇప్పటి వరకు ఆ బాధ్యతలు చేపట్టిన ప్యాట్ కమిన్స్ గాయం కారణంగా ఆటకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియా స్టార్ పేసర్, రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ ఫిట్‌నెస్‌పై స్పష్టత లేకపోవడంతో టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్‌ను కెప్టెన్‌గా నియమించే అవకాశం ఉంది. కమిన్స్ అందుబాటులో లేని పక్షంలో జట్టును నడిపించే బాధ్యతలు ఇషాన్ కిషన్ కు అప్పగించాలి ా=ఎ యాజమాన్యం భావిస్తోంది. 2025-26 యాషెస్ సిరీస్ సమయంలో పాట్ కమిన్స్ తీవ్రంగా గాయపడ్డాడు. అప్పటి నుంచి అతడు మైదానంలోకి దిగలేదు. ఐపీఎల్ నాటికి ఆయన కోలుకుంటాడా లేదా అనే విషయంపై ఫ్రాంచైజీకి ఇప్పటివరకు ఎటువంటి సమాచారం అందలేదు. ఈ నేపథ్యంలోనే ఇషాన్ కిషన్‌కు బాధ్యతలు అప్పగించాలని మేనేజ్‌మెంట్ నిర్ణయించినట్లు తెలుస్తోంది.ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్ 2026లో ఇషాన్ కిషన్ అద్భుత ఫామ్‌ను కనబరిచాడు. న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్‌లో హాఫ్ సెంచరీ చేయడంతో పాటు ఫైనల్ లోనూ కీలక పాత్ర పోషించాడు. అటు బ్యాటింగ్.. కీలకమైన క్యాచులను పట్టి జట్టు ఛాంపియన్ కావటంలోనూ కీలకంగా వ్యవహరించాడు. కమ్మిన్స్ స్థానంలో తొలుత ట్రావిస్ హెడ్ లేదా అభిషేక్ శర్మ తాత్కాలిక కెప్టెన్‌గా ఉండే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. అయితే తాజాగా జట్టు పగ్గాలు స్టార్ బ్యాటర్ ఇషాన్ కిషన్‌కు అప్పగించినట్లు తెలుస్తోంది. ఇషాన్ కిషన్ దేశవాళీ టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఇషాన్ తన సారథ్యంలో తొలిసారి ఝార్ఖండ్‌ను విజేతగా నిలిపాడు. 2016 అండర్ 19 ప్రపంచ కప్‌లోనూ కెప్టెన్‌గా ఉన్నాడు. భారత్ టీ20 ప్రపంచ కప్ నెగ్గడంలోనూ ఇషాన్ 317 పరుగులు చేసి కీలక పాత్ర పోషించాడు. కాగా అతడిని ఎస్ఆర్‌హెచ్ 2025 మెగా వేలంలో రూ.11.25 కోట్లకు దక్కించుకుంది. మరో వైపు అభిషేక్ శర్మ కూడా 2016 అండర్ 19 ఆసియా కప్‌లో ఇండియాకు కెప్టెన్‌గా చేశాడు. దీంతో..

## సంచలనం: యుద్ధం సమయంలోనూ ఇంత లాభమా



ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు పెరిగినప్పుడు పెట్టుబడిదారులు కళ్లు మూసుకుని నమ్మేది 'బంగారాన్ని'. కానీ, ప్రస్తుత పశ్చిమ ఆసియా (ఇరాన్) సంక్షోభం ఒక కొత్త ధోరణికి తెరలేపింది. దశాబ్దాలుగా 'సురక్షిత ఆస్తి'గా వెలుగొందుతున్న బంగారాన్ని పక్కనపెట్టి, ఇన్వెస్టర్లు ఇప్పుడు బిట్‌కాయిన్ వైపు పరుగులు తీస్తున్నారు. యుద్ధం మొదలైనప్పటి నుండి బంగారం ధరలు 5 శాతం క్షీణించగా, బిట్‌కాయిన్ ఏకంగా 12 శాతానికి పైగా లాభపడి అందరినీ ఆశ్చర్యపరిచింది.సాధారణంగా యుద్ధం వస్తే బంగారం ధరలు ఆకాశాన్ని తాకాలి. కానీ ఈసారి సీన్ మారింది. ఇందుకు ప్రధాన కారణం బలమైన అమెరికా డాలర్. డాలర్ విలువ పెరగడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర ఖరీదైంది, ఫలితంగా డిమాండ్ తగ్గింది. మరోవైపు, చమురు ధరల పెరుగుదల వల్ల ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉండటంతో, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించకపోవచ్చనే అంచనాలు పెరిగాయి. వడ్డీ రేట్లు ఎక్కువగా ఉన్నప్పుడు, వడ్డీ ఇవ్వని బంగారం కంటే బాండ్లు లేదా ఇతర ఆస్తులు ఇన్వెస్టర్లకు ఆకర్షణీయంగా కనిపిస్తాయి. అందుకే బంగారం ఈసారి తన ర్యాలీని కొనసాగించలేకపోయింది.ఇదే సమయంలో బిట్‌కాయిన్ తన విశ్వరూపాన్ని ప్రదర్శించింది. ఫిబ్రవరి

## అఫ్గాన్‌పై దాడి.. ఆసీస్ ప్లేయర్లకు కీలక వార్నింగ్




అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఒక ఆసుపత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడులతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో దాదాపు 400 మంది చనిపోగా, మరో 250 మంది గాయపడినట్లు సమాచారం. ఈ దాడి నేపథ్యంలో మార్చి 26 నుంచి ప్రారంభం కావాల్సిన పాకిస్థాన్ సూపర్ లీగ్(పీఎస్ఎల్) 2026 సందిగ్ధంలో పడింది. పీఎస్ఎల్‌లో ఆస్ట్రేలియా క్రికెటర్లు స్టీవ్ స్మిత్, డేవిడ్ వార్నర్, మార్నస్ లబుషేన్, గ్లెన్ మ్యాక్స్‌వెల్ సహా చాలా మంది ఈ టోర్నీలో పాల్గొనాల్సి ఉంది. అలానే టిమ్ పైన్, జేసన్ గిల్లెస్పీ వంటి ఆస్ట్రేలియా కోచ్‌లు కూడా ఈ లీగ్‌లో భాగంగా ఉన్నారు. తాజాగా.. ఆసీస్ ఆటగాళ్లు పీఎస్ఎల్‌లో పాల్గొనేందుకు ఆ దేశ క్రికెట్ బోర్డు కొన్ని షరతుల మీద అనుమతి ఇచ్చింది.

పెషావర్ జాల్మీ పేరుతో పీఎస్ఎల్‌లో ఒక జట్టు ఉండటంతో అక్కడ కూడా మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే పాక్ - అఫ్గాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల కారణంగా పెషావర్ ప్రస్తుతం 'నో ట్రావెల్ జోన్'లో ఉంది. ఈ కారణంగానే ఒకవేళ మ్యాచ్‌లు ఆడేందుకు పెషావర్‌కు వెళ్తే ఏదైనా ప్రమాదం జరిగే అవకాశముందని ఆసీస్ క్రికెట్ బోర్డు ఆందోళన చెందుతోంది. అందుకే అఫ్గానిస్థాన్ సరిహద్దుకు సమీపంలో ఉండే పెషావర్‌కు దూరంగా ఉండాలని తెలిపింది. కాగా.. మార్చి 28న పెషావర్ జాల్మీ, రావల్పిండి మధ్య జరగనున్న మ్యాచ్‌కు పెషావర్‌లోని ఇమ్రాన్ ఖాన్ స్టేడియం ఆతిథ్యమివ్వనుంది.రెండు జట్లలోనూ ఆస్ట్రేలియా ఆటగాళ్లు ఉన్నారు. ఆరోన్ హార్డీ జల్మీ జట్టులో ఉండగా, జేక్ ఫ్రేజర్ మెక్‌గర్క్‌ను రావల్పిండి జట్టు ఎంపిక చేసింది. అంతేకాకుండా.. ఒకవేళ ఏదైనా భద్రతా సమస్యలు తలెత్తినా ఆటగాళ్లను ప్రత్యేక ఫ్లైట్లో తరలించేందుకు సిద్ధంగా ఉంటామని పీఎస్ఎల్ నిర్వాహకులు ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డుకు హామీ ఇచ్చినట్లు సమాచారం. కాగా ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి రెండు రోజుల ముందు మార్చి 26న పీఎస్ఎల్ సీజన్‌కు తెరలేవనుంది. మరోవైపు పీఎస్ఎల్ 11వ ఎడిషన్‌లో నిర్వహించిన తొలి వేలం నుంచి ఆఫ్గానిస్థాన్ ఆటగాళ్లు తమ పేర్లను ఉపసంహరించుకున్నారు.

## మాల్దీవ్స్ టు నెట్స్.. ఐపీఎల్ కోసం రంగంలోకి ముంబై దిగ్గజం

పంతొమ్మిదో సీజన్ ఐపీఎల్ కోసం రోహిత్ శర్మ సిద్ధమవుతున్నాడు. రెండు రోజుల క్రితం కుటుంబంతో కలిసి మాల్దీవ్స్(మీుశ్రీంఱజవం)లో వెకేషన్‌లో సరదాగా గడిపిన రోహిత్.. స్వదేశం వస్తూనే నేరుగా ముంబై స్క్వాడ్‌తో కలిశాడు. మంగళవారం సహచరులు, కోచ్ మహేల జయ వర్ధనేతో కాసేపు ముచ్చటించిన హిట్‌మ్యాన్.. కిట్ బ్యాగ్‌తో మైదానంలోకి దిగాడు. నెట్స్‌లో బ్యాటింగ్, ఫీల్డింగ్.. ప్రాక్టీస్ చేసిన రోహిత్ ఐపీఎల్‌లో రఫ్ఫాడించాలనే కసితో ఉన్నాడు.

ఐపీఎల్ దిగ్గజ కెప్టెన్లలో ఒకడైన రోహిత్ శర్మ మరో సీజన్‌కు రెఢీ అవుతున్నాడు. గత సీజన్‌లో దంచేసిన హిట్‌మ్యాన్ (15 మ్యాచుల్లో 418 పరుగులు) ఈసారీ శుభారంభాలు ఇవ్వాలనే కసితో ఉన్నాడు. మంగళవారం ముంబై స్క్వాడ్‌తో కలిసిన రోహిత్ వెంటనే బ్యాటింగ్ ప్రాక్టీస్ మొదలెట్టాడు. శార్దూల్ ఠాకూర్, ఇతర ముంబై బౌలర్లను కాచుకున్న అతడు.. డిఫెన్స్, భారీ





షాట్లు సాధన చేశాడు. అనంతరం సహచరులతో కలిసి ఫీల్డింగ్ చేశాడు.మొన్నటి వరకూ టీ20 ప్రపంచకకప్ అంబాసిడర్‌గా మైదానాల్లో సందడి చేసిన రోహిత్.. కాస్త బ్రేక్‌లో మాల్దీవ్స్‌లో కుటుంబంతో కలిసి సేదతీరాడు. ఐపీఎల్‌కు కౌంట్‌డౌన్ తన కెప్టెన్సీలో ముంబైని ఐదుసార్లు (2013, 2015, 2017, 2019, 2020) ముంబైని ఛాపియన్‌గా నిలిపిన రోహిత్.. గత రెండేళ్లుగా హార్దిక్ పాండ్యా సారథ్యంలో ఆడుతున్నాడు. పాంటింగ్ వారసుడిగా

పంతొమ్మిదో సీజన్‌కు మరో పది రోజులే ఉండడంతో ఈ దిగ్గజ ఆటగాడు ప్రాక్టీస్ మొదలెట్టాడు. ఐపీఎల్ ఆరంభంలో దక్కన్ ఛార్జర్స్ తరఫున విజేతగా నిలిచిన రోహిత్.. ఆపై ముంబై ఇండియన్స్ గూటికి చేరాడు. అక్కడ రికీ పాంటింగ్ వారసుడిగా 2013లో సారథ్యం స్వీకరించిన ముంబైకర్ విజయవంతమైన నాయకుడిగా చరిత్రకెక్కాడు.



## ఐపీఎల్‌లో ఇంకా కలగానే ఆ ఆటగాళ్ల కోరిక

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌అంటే క్రికెట్ ప్రియులకు పండగలాంటిది. ఈ లీగ్‌లో సెంచరీలు, హాఫ్ సెంచరీలు, వికెట్ల వేటలో ప్లేయర్లు దూసుకుపోతుంటారు. అలానే ప్రతి మ్యాచ్‌లో చక్కటి ప్రదర్శన చేసిన ఒకరికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కూడా ఇవ్వడం జరుగుతుంది. చాలా మంది ప్లేయర్లు వివిధ మ్యాచుల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌ను గెలుచుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. అయితే.. ఐపీఎల్ చరిత్రలో కొందరు స్టార్ ప్లేయర్లు ఒకే జట్టుపై దశాబ్ద కాలానికి పైగా ఆడుతున్నా.. నేటికీ ఆ జట్టుపై ఒక్కసారి కూడా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలవలేకపోవడం గమనార్హం. ఐపీఎల్ 2026 సీజన్ ఈ నెల 28న ప్రారంభం కానున్న తరుణంలో ఈ అంశం తెరపైకి వచ్చింది. మరి.. ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం...రికార్డుల రారాజు, టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీకి ఒక జట్టుపై ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. రాజస్థాన్ రాయల్స్‌తో 33 మ్యాచ్‌ల్లో కోహ్లీ ఎన్నో పరుగులు చేసినప్పటికీ, ఆ జట్టుపై ఒక్కసారి కూడా ఈ అవార్డును అందుకోలేకపోయాడు. అలానే చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ప్లేయర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా ముంబై ఇండియన్స్‌పై ఏకంగా 37 మ్యాచ్‌లు ఆడినప్పటికీ, ఇప్పటివరకు ఒక్కసారి కూడా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకోలేదు. అలానే టీమిండియా క్రికెటర్ దినేశ్ కార్తీక్.. ఇప్పటివరకు చెన్నైపై 33 మ్యాచ్‌లు ఆడినప్పటికీ ఒక్క అవార్డు కూడా సాధించలేకపోయాడు. అలానే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై కూడా కార్తీక్ ఈ అవార్డును గెలవలేకపోయాడు.కేకేఆర్ జట్టుపై భువనేశ్వర్ కుమార్ ఎన్నో కీలక వికెట్లు పడగొట్టాడు. కానీ, ఆ జట్టుతో తలపడిన 30 మ్యాచ్‌ల్లో ఒక్కసారి కూడా అతణ్ని ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించలేదు.

## టీ20ల్లో అమేలియా కొత్త చరిత్ర.. అత్యంత వేగంగా వెయ్యి పరుగులు, వంద వికెట్లతో లకార్డు..






అంతర్జాతీయ క్రికెట్‌లో న్యూజిలాండ్ క్రికెటర్ అమేలియా కేర్ చరిత్ర సృష్టించింది. స్వదేశంలో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ద్వైపాక్షిక సిరీస్‌లో చెలరేగిపోతున్న కివీస్ కెప్టెన్ రెండో టీ20 మ్యాచ్‌లో వందో వికెట్ సాధించింది. తద్వారా టీ20ల్లో ఆమె అరుదైన మైలురాయిని అధిగమించింది. పొట్టి ఫార్మాట్‌లో అత్యంత వేగంగా వెయ్యికి పైగా పరుగులు బాదేసి, వందకు పైగా వికెట్లు తీసిన మహిళా క్రికెటర్‌గా అమేలియా అవతరించింది. ఈ ఆల్‌రౌండర్ 94వ ఇన్నింగ్స్‌లోనే ఈ ఫీట్ సొంతం చేసుకుంది.సంచలనాలకు నెలవైన టీ20ల్లో అమేలియా కేర్ జోరు కొనసాగిస్తోంది. ఇటీవల కాలంలో బ్యాటుతో, బంతితో చెలరేగిపోతున్న కివీస్ క్రికెటర్. నిరుడు టీ20ల్లో తొలి సెంచరీతో రికార్డులకెక్కింది. తాజాగా స్వదేశంలో దక్షిణాఫ్రికాపై పంజా విసురుతున్న అమేలియా అత్యంత వేగంగా వంద వికెట్ల క్లబ్‌లో చేరింది.తద్వారా ఈ ఫార్మాట్‌లో అత్యంత వేగంగా వెయ్యికి పైగా పరుగులు, వందకు పైగా వికెట్లతో చరిత్ర లిఖించిందీ డాషింగ్ బ్యాటర్. మొత్తంగా.. తమ దేశం నుంచి ఈ ఘనత సాధించిన మూడో క్రికెటర్ తనే. ఆమె కంటే ముందు సోఫీ డెవినె, మిచెల్ శాంట్నర్ ఈ మార్క్ అందుకున్నారు.క్యారీ చాన్.. 74 ఇన్నింగ్స్‌ల్లోనేఓవరాల్‌గా చూస్తే.. అసోసియేట్ నేషన్స్ క్రికెటర్ క్యారీ చాన్ 74 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ మైలురాయిని దాటింది. పురుషుల క్రికెట్‌లో బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ షకీబుల్ హసన్ అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ వెటరన్ ఆటగాడు 84 ఇన్నింగ్స్‌ల్లో వెయ్యికి పైగా రన్స్, వందకు పైగా వికెట్లు సాధించాడు. మహిళా క్రికెటర్ల పరంగా చూసుకుంటే... దీప్తి శర్మ (భారత్), నిడా దార్(పాకిస్థాన్), ఎలీసా పెర్రీ(ఆ స్ట్రేలియా), సోఫీ డెవినె(న్యూజిలాండ్), హేలీ మాథ్యూస్(వెస్టిండీస్)లు ఈ క్లబ్‌లో ఉన్నారు.




## సౌతాఫ్రికాపై న్యూజిలాండ్ ఘన విజయం

తొలి టీ20లో దక్షిణాఫ్రికా చేతిలో ఎదురైన ఓటమికి న్యూజిలాండ్ ప్రతీకారం తీర్చుకుంది. రెండో టీ20 మ్యాచ్‌లో ప్రొటీస్ జట్టుపై 68 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టీ20 ప్రపంచకప్-2026లో రన్నరప్‌గా నిలిచిన కివీస్.. ప్రస్తుతం స్వదేశంలో సౌతాఫ్రికాతో ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడుతోంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే..

ఇవాళ(మంగళవారం) హామిల్టన్ వేదికగా కివీస్, సౌతాఫ్రికా మధ్య రెండో టీ20 మ్యాచ్ జరిగింది. టాస్ ఓడిన కివీస్.. సౌతాఫ్రికా ఆహ్వానం మేరకు తొలుత బ్యాటింగ్‌కు దిగింది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. టాపార్డర్‌లో ఓపెనర్ టామ్ లాథమ్ (11), వన్‌డౌన్ బ్యాటర్ టిమ్ రాబిన్సన్ (1) నిరాశపర్చారు. అయితే మరో ఓపెనర్ డెవాన్ కాన్వే అర్ధ శతకం (60)తో రాణించాడు. మిగిలిన వారిలో నిక్ కెలీ ( 21), కెప్టెన్ మిచెల్ శాంట్నర్ ( 21) ఫర్వాలేదనిపించారు. చివర్లో కోల్ మెకాంచి (12 బంతుల్లో 18), జోష్ క్లార్క్‌సన్ (9 బంతుల్లో 26) మెరుపు ఇన్నింగ్స్ ఆడారు. ఇక సఫారీ బౌలర్లలో వియాన్ ముల్డర్ రెండు వికెట్లు సాధించగా.. గెరాల్డ్ కోయెట్జి, ఒట్నీల్ బార్ట్‌మాన్, కెప్టెన్ కేశవ్ మహరాజ్, జార్జ్ లిండే తలా ఒక వికెట్ తీశారు.ఇక 176 పరుగుల టార్గెట్ తో బ్యాటింగ్ కు దిగిన దక్షిణాఫ్రికా జట్టుకు ఎదురుదెబ్బలు తగిలాయి. ఓపెనర్లు కొన్నోర్ ఎస్తరూజెన్ (8), వియాన్ ముల్డర్ (16) స్వల్ప పరుగులకే పెవిలియన్ చేరారు. వన్‌డౌన్‌లో వచ్చిన టోనీ జార్జి (1) కూడా నిరాశపరిచాడు. మిగిలిన వారిలో జార్జ్ లిండే 12 బంతుల్లో 33 పరుగులు చేసి.. విజయం కోసం కాసేపు పోరాడాడు. రూబిన్ హెర్మాన్ (19) కూడా ఫర్వాలేదనిపించాడు. మిగిలిన వారంతా చేతులెత్తేయడంతో 15.3 ఓవర్లలో 107 పరుగులకే సౌతాఫ్రికా ఆలౌటైంది. కివీస్ బౌలర్లలో లాకీ ఫెర్గూసన్, బెన్ సియర్స్ చెరో మూడు వికెట్లతో సౌతాఫ్రికా ఓటమిని శాసించారు. అలానే శాంట్నర్ రెండు, మెకాంచి, జేమ్స్ నీషమ్ తలా ఒక వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో న్యూజిలాండ్ సిరీస్‌ను ప్రస్తుతానికి 1-1తో సమం చేసింది. తొలి టీ20లో సౌతాఫ్రికా గెలిచిన సంగతి తెలిసిందే. శుక్రవారం ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్ వేదికగా మూడో టీ20 జరగనుంది.

Printed, Published & Owned by BATTU LAXMI NARAYANA ; Printed at BATTU PRINTERS, PLOT NO 30, ROAD NO 2, MADHRA NAGAR, MANSURABAD, LBNAGAR R R DIST, TELANGANA.
Published from BATTU PUBLICATIONS, H.NO PLOT NO 30 ,ROAD NO 2, MADHRA NAGAR, MANSURABAD ,LBNAGAR, R R DIST. Editor: BATTU LAXMI NARAYANA, CELL:9951693876